




www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


మేడిగడ్డకు వరద పోటు




శుక్రవారం 4 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 98 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పారిశ్రామికాభివృద్ధికి అన్ని విధాలుగా

# సహకరిస్తాం



రంగారెడ్డి : తెలంగాణలో పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడానికి ఆయా పరిశ్రమలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా లాభదాయకంగా ఉండేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు.మహేశ్వరం జనరల్ పార్క్‌లో మలబార్ గ్రూపు స్థాపించిన జెమ్స్ అండ్ జ్యువెల్లరీ యూనిట్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తామని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడం, రంగాల వారిగా పరిశ్రమలు రాణించడానికి సహకరించడంలో ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణలో గత ప్రభుత్వాల నుంచే సానుకూల విధానాలు అమలులో ఉన్నాయని, వాటిని మరింత మెరుగైన విధానంలో తమ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

'తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్‌ను ఒక వ్యాపార నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. మహేశ్వరం ప్రాంతంలో నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచానికి అందించబోతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అధునాతన నగరాన్ని నిర్మించబోతున్నాం.

ప్రపంచ దేశాలతో పోటీ పడే నైపుణ్యం ఇక్కడి యువతలో ఉంది. హైదరాబాద్ ప్రపంచంతో పోటీ పడగలదు. అందుకే ముంబయ్, బెంగుళూరు చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచ అగ్రశ్రేణి నగరాలతో పోటీ పడాలని లక్ష్యంగా నిర్దేశించాం.

రాబోవు వందేళ్ల వరకు రాష్ట్రానికి ఏమవసరమో భవిష్యత్ ప్రణాళికలతో రూపొందిస్తున్న తెంగాణ రైజింగ్ 2047 (%ఉవశ్రీఖఅస్త్రుఖఖు =అంఱఅస్త్ర% 2047) విజన్ డాక్యుమెంట్‌ను వచ్చే డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. అధునాతన భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై సింగపూర్, ఇతర దేశాల కన్సల్టెంట్లు నిరంతరం పని చేస్తున్నారు.

ఐటీ, ఫార్మా రంగాల్లో తెలంగాణ దేశంలోనే లెజెండ్‌గా నిలిచింది. దేశంలో 35 శాతం బల్క్ డ్రగ్ హైదరాబాద్ నుంచే ఉత్పత్తి అవుతోంది. ఇలాంటి ప్రాంతం నుంచి మలబార్ బంగారం యూనిట్ ప్రారంభించడంతో ఇక బంగారంలోనూ తెలంగాణ ప్రసిద్ధి చెందుతుంది. బంగారం వ్యాపారం మంచి పేరున్న మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను తెలంగాణలో ప్రారంభించడం సంతోషకర పరిణామం. సరైన ప్రాంతంలో, సరైన రాష్ట్రంలో మలబార్ గోల్డ్ తన యూనిట్‌ను ప్రారంభించింది.." అని ముఖ్యమంత్రి గారు అన్నారు.

ఈ యూనిట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహమ్మద్, వైస్ చైర్మన్ అబ్దుల్ సలాంతో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## పచ్చదనం పెంపుదలకు కన్హా

# ఆశ్రమంతో ఒప్పందం




సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా, పర్యావరణ పరిరక్షణ సంస్థ అయిన హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్. బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు.

ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో

## భారత్ అమెరికా మధ్య పదేళ్ల రక్షణ ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 3: భారత్, అమెరికా దేశాలు తమ మధ్య వ్యూహాత్మక, రక్షణ సంబంధాల బలోపేతం దిశగా పదేళ్లకాలానికి రక్షణ ఒప్పందం చేసుకోనున్నాయి. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ మధ్య జరిగిన సుదీర్ఘంగా ఫోన్ చర్చల్లో ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా తేజస్ మార్క్ 1ఏ యుద్ధ విమానాల్లో వినియోగించే అమెరికన్ జీఈ సంస్థ నుంచి ఎఫ్404 ఇంజన్ల సరఫరాను వేగవంతం చేయాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు.



# చివరి ఆశలూ ఆవిరే!

**సిగాచి పరిశ్రమలో కూలిన భవనం శిథిలాలన్నీ తొలగించినా దొరకని మృతదేహాలు**

**4 రోజులైనా ఆచూకీ లేని పది మంది**

**కనీసం మా వాళ్ల ఎముకలైనా ఇవ్వండి' అంటూ కన్నీళ్లు పెడుతున్న కుటుంబాలు**

**ప్రమాద సమయంలో ప్లాంటులో సమావేశం.. అందుకే భారీగా మరణాలు**

**ఇప్పటివరకు 31 మృతదేహాల గుర్తింపు**



సంగారెడ్డి: పాశమైలారం సిగాచి పరిశ్రమ ప్రమాదంలో గల్లంతైన వారి ఆచూకీ విషయంలో బాధితుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రమాదం జరిగి నాలుగు రోజులైనా కూడా పది మంది ఆచూకీ లభించలేదు. దుర్ఘటన జరిగిన స్థలంలో గురువారం సాయంత్రానికి శిథిలాలన్నీ తొలగించినా మృతదేహాలేవీ లభించలేదు. శిథిలాలను కాస్త దూరంగా ఖాళీ స్థలంలో పోసి, అణువణువు జల్లెడపడుతున్నారు. ఈ క్రమంలో కొన్ని కాలిపోయిన చిన్న చిన్న మాంసపు ముద్దలు, ఎముకల ముక్కలు మాత్రమే లభించినట్టు తెలిసింది. అధికారులు, ఫోరెన్సిక్ నిపుణులు ఆ భాగాలను పరిశీలన కోసం పంపించారు. మరోవైపు బాధిత కుటుంబాల ఆందోళనకు అంతులేకుండా పోయింది. వారంతా పరిశ్రమ, మార్చురీ, క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న ఆస్పత్రుల వద్ద ప్రతి ఒక్కరికీ సెల్‌ఫోన్లలో తమవారి ఫొటోలను చూపిస్తూ.. జాడ కోసం తిరుగుతున్నారు. నాలుగు రోజులుగా పడిగాపులు కాస్తున్నామని, ఎక్కడా తమవారి ఆనవాళ్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమవారి శరీర భాగాలైనా, ఎముకలైనా అప్పగిస్తే.. అంతిమ సంస్కారాలు నిర్వహించుకుంటామంటూ అధికారులను ప్రాధేయపడుతున్నారు. మరోవైపు.. సిగాచి పరిశ్రమలో కూలిన ప్లాంటుతోపాటు మూడంతస్తుల భవన శిథిలాల తొలగింపు పూర్తయింది. శిథిలాల్లో శరీర భాగాలు, ఎముకలు, ఇతర ఆధారల కోసం ఫోరెన్సిక్ నిపుణులు గాలిస్తున్నారు.

# చివరి ఆశలూ ఆవిరే!

గురువారం పలువురు మృతులు, క్షతగాత్రుల గుర్తింపుకార్డులు, సెల్‌ఫోన్లు, పర్సులు, ఇతర వస్తువులతోపాటు కాలిపోయిన కొన్ని మాంసం ముద్దలు, ఎముకల ముక్కలు మాత్రమే లభ్యమైనట్టు సమాచారం.

ఆ పది మంది పరిస్థితి ఏమిటి?

ప్రమాద సమయంలో పరిశ్రమలో మొత్తం 143 మంది కార్మికులు, సిబ్బంది ఉండగా.. 60 మంది సురక్షితంగా బయటపడ్డారు. 35 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా, మరో 38 మంది మృతి చెందినట్టు చెబుతున్నారు. మిగతా 10మంది ఆచూకీ లభించలేదు. వారు ప్రమాదం జరిగిన సోమవారం ఉదయం విధుల్లోకి వెళ్లినట్లుగా కుటుంబసభ్యులు చెబుతున్నారు. కంపెనీ రికార్డుల్లోనూ వారు హాజరైనట్టు ఉంది. మార్చురీలో గుర్తించని మృతదేహాల సంఖ్య కంటే ఆచూకీ తెలియనివారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారు ఏమయ్యారన్నదానిపై అధికారుల వద్ద సమాధానం కరువైంది. తమ వారి ఆచూకీ చెప్పాలంటూ మార్చురీకి వస్తున్న ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలను వైద్య సిబ్బంది సేకరించి, డీఎన్ఏ పరీక్షలకు పంపిస్తున్నారు. అయి తే పలు సాంకేతిక కారణాలతో ఫలితాలు రావడంలో జాప్యం జరుగుతోందని చెబుతున్నారు.

31 మృతదేహాల గుర్తింపు

అధికారులు గురువారం మరో 13 మృతదేహాలను గుర్తించారు. దీంతో గుర్తించిన మృతదేహాల సంఖ్య 31కి చేరింది. మరో 7 మృతదేహాలు పటాన్‌చెరు ఏరియా ఆస్పత్రి మార్చురీలో ఉన్నాయి. గుర్తించిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించి, రూ.లక్ష తక్షణ సహాయంగా అందించి, స్వస్థలాలకు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరోవైపు గాయాలతో మియాపూర్ ప్రణమ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 18 మందిలో 11 మందిని గురువారం డిశ్చార్జి చేశారు. మిగతా ఏడుగురిలో ఐదుగురు ఐసీయూలో, ఇద్దరు జనరల్ వార్డులో చికిత్స పొందుతున్నారు.

మీటింగ్ వల్లే మృతుల సంఖ్య పెరిగిందా?

ప్రమాద సమయంలో ప్లాంటు పైన ఉన్న క్వాలిటీ కంట్రోల్ విభాగంలో 25 మంది సిబ్బందితో నెలాఖరు సమీక్ష జరుగుతుండగా పేలుడు జరిగి భవనం కుప్పకూలడంతో వారంతా మంటల్లో చిక్కుకున్నట్టు తెలిసింది. ఇప్పటివరకు గుర్తించిన మృతదేహాల్లో క్వాలిటీ కంట్రోల్ విభాగానికి చెందినవారే ఎక్కువగా ఉండటం దీనికి సాక్ష్యమని అంటున్నారు. కాగా, ప్రమాదంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ గురువారం ఘటనా స్థలాన్ని పరిశీలించింది. సుమారు మూడు గంటల పాటు పరిశ్రమలోని అన్ని విభాగాలను సందర్శించి, పలు నమూనాలను సేకరించింది. పరిశ్రమ అధికారులు, సిబ్బందిని ప్రశ్నించింది.

అస్థికలు ఇచ్చినా వెళ్లిపోతాం..

సిగాచీ ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా జీ.సింగడం మండలం పాలకన్యం గ్రామానికి చెందిన కెమిస్ట్ వెంకటేశ్ (27) ఆచూకీ గల్లంతైంది. వెంకటేశ్ అస్థికలు ఇచ్చి నా, తీసుకెళ్లి అంతిమ సంస్కారాలు చేసుకుంటామని కుటుంబ సభ్యులు అధికారులను వేడుకుంటున్నారు.

29.%యజూస్త్ర%శిథిలాల్లో బయటపడిన శరీర భాగాలు

తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో.. తర్వాత మాయం!

29.%యజూస్త్ర

%ప్రమాదం జరిగిన రోజు తీవ్రంగా గాయపడిన కార్మికుడు చోటేలాల్ (27)ను ఇస్నాపూర్ కాకతీయ ఆస్పత్రికి తరలించారు. ఆయన బెడ్‌పై చికిత్స తీసుకుంటున్న దృశ్యాలను కొందరు సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు కూడా. తర్వాత ఆయన పరిస్థితి విషమించడంతో అదే రోజున పటాన్‌చెరులోని ధ్రువ ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. కానీ ఆ తర్వాతి నుంచి చోటేలాల్ ఎక్కడున్నాడో తెలియదని ఆయన భార్య సంజూదేవి కన్నీళ్లు పెడుతున్నారు. మార్చురీలో తన భర్త మృతదేహం లేదని, ఒకవేళ చికిత్స పొందుతూ మృతి చెందితే సమాచారం ఉంటుందని కదా అని ఆమె ప్రశ్నిస్తున్నారు. పోలీసులు చోటేలాల్ ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లాకు చెందిన చోటేలాల్ భార్య, ఇద్దరు పిల్లలతో కలసి ఇస్నాపూర్‌లో నివాసం ఉంటున్నారు.

9 మంది ఆచూకీ తెలియడం లేదు

సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

పటాన్‌చెరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): తొమ్మిది మంది ఆచూకీ తెలియడం లేదని, వారి కోసం అన్వేషణ కొనసాగుతోందని సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య ప్రకటించారు. పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు మొత్తంగా 31 మంది కార్మికులను గుర్తించామని, మరో 7 మృతదేహాలను గుర్తించాల్సి ఉందన్నారు.

అల్లుడికి తీవ్ర గాయాలు.. సొమ్మసిల్లిన మామకు రూ. లక్ష బిల్లు

తీవ్రంగా గాయపడి పటాన్‌చెరులోని ధృవఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మూన్‌మూన్ చౌదరి అనే కార్మికుడిని చూసేందుకు ఆయన మామ బీరేంద్రచౌదరి బుధవారం బిహార్ నుంచి వచ్చారు. ఆస్పత్రిలో అల్లుడిని చూసి షాక్‌లో కుప్పకూలిపోయాడు. అదే ఆస్పత్రిలో బీరేందర్‌ను చేర్చి చికిత్సఅందించారు. ఒక్కరోజుకే రూ.లక్ష బిల్లువేసి, అందులో రూ.75వేలు వసూలు చేశారని, ఆపత్కాలంలో దోపిడీకి తెగబడ్డారని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భారత్ అమెరికా మధ్య పదేళ్ల రక్షణ ఒప్పందం

రక్షణ మంత్రుల చర్చల వివరాలతో అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. "పదేళ్ల కాలానికి సంబంధించిన రక్షణ ఒప్పందంపై త్వరలో జరిగే సమావేశంలో సంతకాలు చేయాలని ఇరు దేశాల ఆర్థిక మంత్రులు నిర్ణయానికి వచ్చారు. పెండింగ్‌లో ఉన్న రక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు, రక్షణ పరిశ్రమలకు సహకారం తదితర అంశాలపైనా వారు చర్చించారు. 2025 ఫిబ్రవరిలో ట్రంప్, మోదీ ప్రకటించిన ఉమ్మడి రక్షణ లక్ష్యాల సాధన దిశగా ఇరు దేశాలు గణనీయమైన పురోగతి సాధించాయని ఇరువురు నేతలు పేర్కొన్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది.

# మేడిగడ్డకు వరద పోటు

క్రమక్రమంగా పెరుగుతున్న నీటి మట్టం

కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా (%దీప్త్రబజూఖశ్రీఖజూఖశ్రీశ్రీఅ% ) మహదేవపూర్ మండలంలోని అంబట్పల్లి గ్రామంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులో (%ఖుశ్రీవంఖుతీఖఎ%) అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌కు (%వీవఃఅస్త్రుఃఖు%) వరద ప్రవాహం (%ఖీశ్రీశీశీఁ ఖీశ్రీశీష% ) పెరుగుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా మహారాష్ట్రలోని ప్రాణహిత (%జూతీఖుఖుప్త్రఖు%) నది, తెలంగాణలోని గోదావరి నదుల ప్రవాహం పెరుగుతున్నది.

బుధవారం బరాజ్ ఇన్ ఫ్లో 31,900 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా, గురువారం ఉదయానికి అది 71,900 క్యూసెక్కులకు చేరింది. దీంతో బరాజ్‌లోని మొత్తం 85 గేట్లను (85 %స్త్రుఫ్వం% ) ఎత్తి అంతే మొత్తంలో వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. బరాజ్‌లో ప్రస్తుత వరద ప్రవాహం సముద్ర మట్టానికి 89.40 మీటర్ల ఎత్తులో ఉన్నదని అధికారులు వెల్లడించారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నదని తెలిపారు. లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

**తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు**
**దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా**
**200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్**
**వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు**
**జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు**
**సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత**
**మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం**
**ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం**
**కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు**

కుప్పం,జూలై3 తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్టలని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన

వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానెప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం.

# పచ్చదనం పెంపుదలకు కన్హా ఆశ్రమంతో ఒప్పందం

నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు.

ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ దంపుల మీద, ఖాళీ ప్రదేశాలలో, బొగ్గు రవాణా బెల్టులకు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు పెంచనున్నారు. ప్రతీ ప్రదేశంలో నాటిన మొక్కలు 90% పైబడి పాదుకొని వృక్షాలుగా పెరగడానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమాలలో సమీప గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేస్తూ, వారి అవసరాలకు, ఉపాధి కల్పనకు కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ పనిచేస్తుంది.

సింగరేణి సంస్థ ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తుంది. 14,900 హెక్టార్ల విస్తీర్ణంలో సుమారు 7 కోట్ల మొక్కలను నాటి వాటిని వనాలుగా పెంచుతోంది కాగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు.

సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత మరియు సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు, ఇంకా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

**ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బిజెపి రావాలి**
**రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి**
**17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి**
**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్**

హైదరాబాద్,జూలై3: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు.

ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

# తాను ముందునుంచీ ప్రజల మనిషినే

**సమస్యల పరిష్కారం కోసం నాదగ్గరకు వస్తారు**
**నాబిడ్డ రాజజకీయం గురించి ఆమె అభీష్టానికే వదిలేశాం**
**పేదలు, బిసిల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా**
**కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక**
**మీనాక్షి ముందుకు కొండా దంపతులు**

హైదరాబాద్,జూలై3: తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు.
నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూస్తామని కొండా సురేఖ అన్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో వరంగల్‌లోని నేతలను ఉద్దేశించి కొండా మురళి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇటీవల పీసీసీ క్రమశిక్షణ కమిటీ.. గాంధీ భవన్‌కు పిలిచి వివరణ అడిగింది. దీనిపై లిఖిత పూర్వక వివరణ కోసం మళ్లీ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది. కొండా మురళి.. సొంత పార్టీ నేతలని టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కడియం శ్రీహరి, బసవరాజు సారయ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలను పరోక్షంగా విమర్శించారు. దీంతో ఆయా నేతలు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, మురళీ కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ తో భేటి అయ్యారు. తన వ్యాఖ్యలపై ఇంచార్జీ కి వివరణ ఇచ్చారు. ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ కి 16 పేజీల లేఖ సమర్పించారు.



# వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం..**
**3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి..**
**విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)

వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.

భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు.

తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.

జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెట్టారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లగా చూడాలి దారి మైసమ్మ తల్లి అని ఆటో డ్రైవర్ల వేడుక

**ఓదెల/ పెద్దపల్లి జులై 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామ మారుతి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా దారి మైసమ్మ తల్లి కి ఘనంగా పప్పులు చెల్లించుకున్న ఆటో డ్రైవర్లు ఈ సందర్భంగా దారి మైసమ్మ కు యాటపోతులతో బోనాలు చెల్లించు అమ్మవారి దీవెనలు అందుకున్నారు ఈ సందర్భంగా రంగు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం రోడ్డు మార్గంలో తిరుగుతూ అనేక ప్రజలకు కష్టసుఖాల్లో రవాణా సౌకర్యం కల్పిస్తూ అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి ప్రజలను గమ్యస్థానాలకు చేరుస్తున్నామని అలాంటి మాకు ఎలాంటి ఆపదలు మా కుటుంబాల గాని మా పిల్లలకి గాని ఆపద కలవకుండా చూసుకోవాలని మొక్కడం జరిగిందని అదేవిధంగా ఆ తల్లుల దయవల్ల సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇచ్చే విధంగా ఆర్డినెన్స్ జారీ చేయాలని అన్నారు నిత్యం ప్రజా రవాణాలో మమేకమై వారి అవసరాల నిమిత్తం రాత్రి పగలు అనకుండా సేవలు అందిస్తున్న మాకు గవర్నమెంట్ ప్రోత్సాహం ఎంతో అవసరమని మా కుటుంబాలకు భద్రత కూడా అవసరమని ప్రభుత్వం వెంటనే గుర్తించి మా కుటుంబాలకు భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మారుతి యూనియన్ అధ్యక్షులు రంగు ఆనంద్ గౌడ్ ఉపాధ్యక్షులు శివరాజ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్



మోహిన్ క్యాషియర్ అందం సతీష్ సమీక్ష కార్యదర్శి ఆయుష్ తోపాటు మారుతి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి..

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/వైరా ( అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అధ్వర్యంలో
జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కలిసి పాల్గొన్నారు..
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ. ఈ నెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో (ఎల్బి స్టేడియం) ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు..గ్రామ స్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ
అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ సభను విజయవంతం చేయాలని నాయకులకు, మరియు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఐదు మండలాల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, ఎన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సింగరేణి



మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, చెరుకుమల్లి రవి, పల్లపు కొండలు, పణితి శ్రీను, శ్రీరామనేని తిరుపతిరావు, కోసూరి శ్రీను, పాలేటి నరసింహారావు, దర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్, తోటకూర గోపి, వీరంశెట్టి సీతారాములు, పల్లం రాజు, అది ఆనందరావు, పణితి సైదులు, తెళ్ళూరి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు..

# అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 ( అక్షరంన్యూస్)



కూసుమంచి : మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశు రాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు.

## నారపనేని పల్లి యుపిఎస్‌కు మహర్దశ...

# ఏకో విద్యార్థి పాఠశాల స్థాయి నుండి టెక్నో స్కూల్‌గా మలుపు తిప్పిన కలెక్టర్లు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా.గత రెండు సంవత్సరాలుగా ఏకో విద్యార్థి పాఠశాల గా మండలం లోని నారపనేని పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నడిచింది. ఉన్న ఒక్క విద్యార్థిని కూడా వేరే పాఠశాలకు వెళ్లి పోతే బాగుండు అనుకునే దశలో ఆ పాఠశాల మీడియా,సోషల్ మీడియాలో జిల్లా వ్యాప్తంగా సంచలన వార్తగా మారింది. ఆ వార్తలు తొలుత జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ దృష్టిణాకర్శించిన వి. ఇక వరసగా అప్పటి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, జిల్లా విద్యాశాఖాధికారి ,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం కదిలి పాఠశాల అభివృద్ధికి పూనుకున్నారు. గత సంవత్సరం 6 లక్షల వ్యయంతో పాఠశాల మౌలిక వసతులు పూర్తి చేయటం తో పాటు బడి ఈడు పిల్లల తల్లి దండ్రులతో సమావేశం ఏర్పాటు చేసారు.
అలా వరుస కార్యక్రమాలతో తల్లి దండ్రుల లో ఊరు బడిలోనే తమ పిల్లలను చదివించాలనే ఆలోచనకు తీసుకు వచ్చారు. పాఠశాలల ప్రారంభానికి ముందుకూడా మరోసారి అందరూ కలిసి గ్రామం లో పర్యటించి ఇక్కడే చదువుకోవటానికి ఏమేమి కావాలో చెప్పండని అడిగి తెలుసుకుని తల్లి దండ్రులు కోరిన కోతులు పాఠశాల లోకి రాకుండా చేసారు,పిల్లలను ఇంటినుండి పాఠశాలకు వచ్చి వెళ్లేందుకు వాహన సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రస్తుత జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ,అదనపు కలెక్టర్ శ్రీజ లు పాఠశాలకు 1.55 లక్షలు మంజూరు చేసారు. స్పెషల్ గ్రాంట్ క్రింద 85 వేల రూపాయల తో రెండు కంప్యూటర్లు, పిల్లలను పాఠశాలకు తరలించేందుకు ఆటో అద్దె కోసం మరో 70 వేల రూపాయలు మంజూరు చేసారు. పాఠశాలకు వచ్చిన రెండు కంప్యూటర్లను మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. అందరి సమష్టి కృషి ఫలితంగా అదనంగా 10 మంది విద్యార్థులు నూతనంగా చేరటం తో ఈ విద్యా సంవత్సరం 11 మందితో పునఃప్రారంభం అయింది. ఏ ప్రయివేటు పాఠశాలకు తగ్గకుండా విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇప్పించి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తామని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

# సెర్ప్ డైరెక్టర్ గోపాలరావు చేయూత

## పెంక్షన్స్ నందు టెక్నికల్ ఇష్యూస్ పై శిక్షణ..






**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

సీ.ఈ.ఓ సెర్ప్ , జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చేయూత పెన్షన్స్ పై ఒక రోజు అవగాహన కార్యక్రమం గురువారం భక్త రామదాసు కళాక్షేత్రం నందు జిల్లా లోని అందరూ మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల యం.పీ.డీ.వోలు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లు మరియు డి.ఆర్.డి.ఏ చేయూత విభాగపు సిబ్బందితో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సెర్ప్ డైరెక్టర్ గోపాలరావు చే చేయూత పెంక్షన్స్ నందు ఇనిస్టెంట్ స్పౌస్, డార్మెట్ అకౌంట్స్, డెత్ అప్డేషన్, యన్.ఎఫ్.బి.ఎస్ మరియు టెక్నికల్ ఇష్యూస్ పై శిక్షణ ఇచ్చారు,ఈ కార్యక్రమమునకు డి.ఆర్.డి.ఓ , అడిషనల్ డి.అర్.డి.ఓ , డి.పి.ఓ , డిప్యూటీ సీఈఓ జడ్.పి.పి , , సెర్ప్ ఎస్.పి.యం హాజరయ్యారు.

# భాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

టాస్క్ ఫోర్స్ ఏసిపి గా సత్యనారాయణ,ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా ఇన్స్పెక్టర్ చిట్టిబాబు భాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## నూతనంగా నిర్మిస్తున్న కానుక మాత చర్చ్ కి రూ. 50 వేల ఆర్థిక సహాయం ను చర్చి కమిటీ సభ్యులకు అందజేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కానుక మాత చర్చ్ కి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ. 50 వేల ఆర్థిక సహాయంను చర్చి కమిటీ సభ్యులకు గురువారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో అందించారు... రాబోయే రోజుల్లో చర్చి నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు....



# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు**
**కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం**
**ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు**
**కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**





**ఖమ్మం జిల్లా బ్యూరో జులై 03**

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్ధిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.

గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జులై 03**

గురువారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా గురువారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ , పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఛాంబర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై వీడియో కాన్ఫరెన్స్





**భద్రాద్రి కొత్తగూడెం జులై 03**

కలెక్టరేట్ ఛాంబర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సెషన్‌కు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. జయలక్ష్మి, జిల్లా టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. పుల్లా రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర టీబీ విభాగం అదనపు కార్యదర్శి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) మేనేజింగ్ డైరెక్టర్ ప్రసంగించారు. క్షయవ్యాధి యొక్క 10 క్లాసికల్ లక్షణాల కోసం దుర్బల జనాభా మరియు అధిక-ప్రమాద సమూహాలను గుర్తించి పరీక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతూ కీలక ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

టీబీని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతను అదనపు కార్యదర్శి పునరుద్ఘాటించారు. 2025 చివరి నాటికి టీబీ ముక్త్ భారత్ సాధించడానికి అన్ని జిల్లాలు చురుకుగా సహకరించాలని కోరారు.

# విపత్కర సమయాల్లో ప్రజలకు నిత్యం అండగా నిలబడాలి

## ప్రజలకు అందుబాటులో జిల్లా పోలీస్ శాఖ తరపున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలు



రాబోయే భారీ వర్షాల దృష్ట్యా డిడిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, 6వ బెటాలియన్ టిజిఎస్ పి అధికారులతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం సమన్వయ సమావేశంలో ఏర్పాటు చేశారు. రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 05 డీడీఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు మరియు 6వ బెటాలియన్ టీజీఎస్పి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్ రింగ్స్, బోట్ పెడల్స్, రోప్స్, ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందాలకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఏ ప్రాంతంలో ఎలాంటి విపత్తు ఎదురైనా అక్కడి బాధితులను సంరక్షించేందుకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాబోయే భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,జిల్లా అగ్నిమాపక శాఖాధికారి క్రాంతి కుమార్, 6వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్,ఆపరేషన్స్ ఆర్ఐ రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

**ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, నర్సింగ్ సూపరింటెండెంట్ లు, ఫార్మాసిస్టులతో ప్రత్యేక సమావేశం**
**విష జ్వరాల నేపథ్యంలో వైద్య సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్**

**భద్రాద్రి కొత్తగూడెం జులై 03**

జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో రాబోయే రోజుల్లో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని గురువారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల మందులు, రీఏజెంట్లు, టెస్టింగ్ కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు.వివిధ హొదాల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు .ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో కావాల్సిన మందులు రీఏజెంట్లు ,మౌలిక వసతులు మరియు ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసిన క్రమంలో రాబోయే రోజుల్లో రోగు లను ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులలో ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి తగిన పరిష్కార ఏర్పాట్లు తాను చేస్తానని , అవసరమైన నిధులు మంజూరు కి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. ఆసుపత్రిలో ఇన్సులిన్, మలేరియా మందులు అందుబాటులో లేవని వాటి గురించి వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా రాష్ట్ర అధికారులతో మాట్లాడి వాటిని అందుబాటులోకి తీసుకొనిరాడానికి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు .

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, [illegible]



# వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓపి. సిద్ధం**
**3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి**
**విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



ఉమ్మడి ఖమ్మం జిల్లా జూలై 03

వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చుని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.

భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెద్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్దం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త వేరువేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించండి...





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

చెత్తను తడి , పొడి , హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఆద్వర్యంలో మున్సిపల్ సిబ్బంది అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రామ్ నగర్ ప్రాంతంలో ఇంటింటా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ఐ ఇ సి ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టర్ , స్టిక్కర్ విడుదల చేశారు.కుక్క కాటు బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కూడా అవగాహన కల్పించారు. తహశీల్దార్ కార్యాలయం నుండి ఆటో నగర్ వరకు రాజీవ్ రహదారి వెంబడి ఉన్న చెట్లు , ముళ్ళ పొదలు తొలగించారు. పాత మున్సిపల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వాటర్ ట్యాంక్ పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ వార్డు అధికారులతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి , కిరణ్ , కమ్యూనిటి ఆర్గనైజర్లు ప్రియ దర్శిని , శమంతకమణి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న... అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కూరాకుల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన జరిగినవారి దశదిన కర్మ కార్యక్రమ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. , వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుమారులు కూరాకుల కొండయ్య కూరాకుల రాంబాబు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవులు గొర్రెల సంఘాల అభివృద్ధి గురించి చర్చించగా ముందుగా యాదవుల మంతా కలహాలు విమర్శలు మానుకొని ఐకమత్యంగా ఉండాలని, అసలే ఈ రోజులలో విభజించి పాలించు రాజకీయాలు జరుగుతున్నాయని, మనం ఐక్యంగా లేనప్పుడు ఎదుటివారు చులకనగా చేసి మాట్లాడే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన యాదవ సంఘాల హక్కుల కోసం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగిందని, మన జిల్లా తరఫున అఖిల భారత యాదవ మహాసభ నాయకులతోపాటు ఇతర సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారని, ఇకనుంచైనా మనమంతా ఐకమత్యంగా ఉంటే మన హక్కుల్ని సాధించుకోవచ్చని సింహాద్రి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవుల నరసయ్య,బట్టు రాఘవయ్య, వాకధాని కొండలరావు ఇమ్మడి వీరభద్రం నాగనబోయిన కృష్ణ వాకధాని కోటేశ్వరరావు పొదిల రామారావు, పల్లెబోయిన శ్రీను, బంధుమిత్రులు యాదవులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో శుభ్రత కార్యక్రమం చేపట్టిన రామగుండం బిజెపి నేతలులి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ తెలంగాణ పవర్ ప్లాంట్ పరిధిలోని పోచమ్మ ఆలయం వద్ద ఈరోజు రామగుండం బిజెపి నేతలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆషాఢ మాసం ఆరంభం సందర్భంగా భక్తులు పెద్దఎత్తున ఆలయానికి రావలసిన నేపథ్యంలో ఆలయం చుట్టుపక్కల పరిశుభ్రత లేదన్న విషయం గమనించిన బిజెపి ఎన్టీపీసీ మండల శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి గారు ముఖ్య అతిథిగా హాజరై ఆలయ పరిసరాలను స్వయంగా శుభ్రం చేయడంలో పాల్గొన్నారు. బిజెపి కార్యకర్తలు, స్థానికులు కూడా స్ఫూర్తిగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ం "ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచే దేవాలయాలు శుభ్రంగా ఉండటం సమాజానికి మంచి మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్రంగా ఉండే ఇలాంటి ప్రదేశాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎన్టీపీసీ బిజెపి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ బిజేపి సీనియర్ నాయకుడలు తోట కుమారస్వామి ,సిలువేరు ఆంజి,కుండుముల సంజీవ్, ఈదునూరి చిరంజీవి ,ఈదునూరి శ్రీకాంత్,మంథని సంపత్,అల్లనేరడి సంతోష్,దేవేందర్,అంజయ్య,బూత్పూరి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం ...

**సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం..**
**పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు..**
**అంతర్జాతీయ కథల, కవితల పోటీల ఫలితాలు వెల్లడి...**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన కవి మాల్యాశ్రీకి ఈ ఏడాది భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం-2025 అందజేయనున్నట్లు పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని పురిమళ్ల ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల ఫలితాలను వెల్లడించారు. అదే సందర్భంలో ఈ ఏడాది కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక పురస్కారం-2025 అందజేయాలని నిర్వహణ కమిటీ నిర్ణయించిందన్నారు. త్వరలో జరుగబోయే ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో మాల్యాశ్రీకి పురస్కారంతో పాటు పది వేల నగదు అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న సుప్రసిద్ధ కవులకు ఈ పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తున్నట్లు తెలిపారు. పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీ విజేతలు వీరే...పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన 'మైలంటని మహాలక్ష్మి' కథ గెలుచుకుంది. 4 వేల నగదు ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన 'ఇంధనం' కథ గెలుచుకుంది. 3 వేల నగదు తృతీయ బహుమతిని జివి హేమతల(గుంటూరు) రాసిన 'గ్రహణం ' కథ గెలుచుకుంది. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రి ప్రగడ శ్రీనివాసరావు(ఖమ్మం) రాసిన 'స్వీయ శిల్పి', పెమ్మరాజు విజయరామ చంద్ర(హైదరాబాద్) రాసిన 'దక్కీ', ఎస్‌బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన 'డెంజరస్ డెవిల్స్', నల్లబాటి రాఘవేంద్ర రావు(హైదరాబాద్) రాసిన 'మొట్టమొదటి





అడుగు', సయ్యద్ గఫార్(హైదరాబాద్) రాసిన 'షికార్' కథలు ఎంపిక య్యాయి.పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీ విజేతలు వీరే...పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతికి చిందం రమేష్(జగిత్యాల) రాసిన 'విషాద కావ్యం' కవిత ఎంపికైంది. 3 వేల నగదు ద్వితీయ బహుమతికి పొత్తూరి ) రాసిన 'సాగనీ పయనం' కవిత ఎంపికైంది. 2 వేల నగదు తృతీయ బహుమతికి అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన 'జూమ్ చెయ్' కవిత ఎంపికైంది. వెయ్యి రూపాయల నగదు పొందే కన్సోలేషన్ బహుమతులకు శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు) రాసిన 'ఆరవ శక్తి', కటుకోజ్వల రమేష్(ఖమ్మం) రాసిన 'కాలధర్మం', మామిడిశెట్టి శ్రీనివాసరావు(పశ్చిమ గోదావరి) రాసిన 'మనిషతనమై మొలకెత్తి' కవితలు ఎంపికయ్యాయి. విజేతలందరికీ త్వరలో ఖమ్మంలో జరుగబోయే వార్షికోత్సవ సభలో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు తెలిపారు.

## రాష్ట్ర, జాతీయ స్థాయి లో రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్‌కు మంచి పేరు తీసుకురావాలి

**: పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండము కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ రెండవ రోజు పలు అంశాలపై అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ పోటీలను నిర్వహించారు. ఆర్మ్డ్ రిజర్వ్ విభాగాలైన డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టిమ్ పనితీరును ఈ రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రత్యేకంగా పరిశీలించారు. మొదటగా సీపీ పోలీసు జాగిలాల నుండి గౌరవ వందనం అందుకున్న తరువాత జాగిలాలు నేర స్థలంలో బాంబులను, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను ఏవిధంగా గుర్తిస్తాయని, డాగ్ హ్యాండ్లర్ ప్రత్యక్షంగా చూపించారు. బాంబు డిస్పోజల్ ముఖ్య మైన ప్రదేశాలను ఏ విధంగా సర్చ్ చేయడం జరుగుతుందని, డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ ద్వారా భూమి లోపల పాతిపెట్టిన మందుగుండు సామాగ్రిని, అనుమానస్పదమైన, ప్రమాదకరమైన ఇనుప వస్తువులను ఏ విధంగా నివృత్తి చేయడం జరుగుతుందని బీడీ టీమ్ సిబ్బంది చేసి చూపించారు. ఈ సందర్భంగాసీపీ మాట్లాడుతూ... పోలీసు అధికారులు, సిబ్బందిలో సామర్థ్యం, ప్రతిభను వెలికితీసేందుకు పోలీసు డ్యూటి మీట్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం చాలా కీలకం అని తెలిపారు. కాళేశ్వరం జోన్ స్థాయి డ్యూటీ మీట్ లో 91 మంది అధికారులు, సిబ్బంది కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పాల్గొని వారు కనబరిచిన తమ ప్రతిభ, సామర్థ్యం ఆధారంగా రాష్ట్ర స్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహింబడే తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని ఇక్కడ ఎంపికై కాళేశ్వరం జోన్ తరపున మరియు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి రామగుండం కమిషనరేట్ కు, కాళేశ్వరం జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, గోదావరిఖని ఏసీపీ ఎమ్ రమేష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, ఆర్ ఐ లు దామోదర్ వామనమూర్తి శ్రీనివాస్ మల్లేశం, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు

## జూలై 5 నెల నెలా మెడికల్ క్యాంపు...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

బివికె, సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జూలై 5న మొదటి శనివారం మంచికంటి హల్ లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ,బివికె మేనేజర్ వై శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, బిపి, షుగర్ , తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు.నగరంలోని ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారు అని తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు దొంగల కోటయ్యను పరామర్శించిన... సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

ఇటీవల అనారోగ్యానికి గురై ఆరోగ్య హాస్పటల్లో చికిత్స పొంది తన ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటున్న సిపిఎం సీనియర్ నాయకుడు దొంగల కోటయ్యను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. దొంగల కోటయ్య గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స పొందిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటి వద్దకువెళ్లి నున్నా పరామర్శించారు. దొంగల కోటయ్య ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను తెలుసుకొని పలు సూచనలు చేసి త్వరగా కోలుకోవాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నున్నా నాగేశ్వరావు తో పాటు సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం, బుగ్గవీటి సరళ, బండి పద్మ, షేక్ మీరా సాహెబ్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, చిలకల వెంకటేశ్వర్లు, తుడుం ప్రవీణ్, గాలి వెంకటాద్రి కత్తుల అమరావతి, గాలి అంజయ్య, తిప్పర్తి నరసింహారావు, తోట నాగరాజు, పోతురాజు వెంకటి, జట్ల ఆనందరావు, నలమల సత్యనారాయణ, వేదగిరి మురహరి, డ్రైవర్ గోపి, తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఉండాలని జులై 9న జరిగే సమ్మెలో పాల్గొనండి

### లిజాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకుల పిలుపు.

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జాతీయ కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జులై 9న జరిగే సమ్మె విజయవంతం కై లిపెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం, లిబ్రాంచి కార్యదర్శిలిబి బుచ్చన్నలి అధ్యక్షతన గురువారం ఎన్టిపిసి ఐఎఫ్టియు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి. ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్., హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలకు తోడ్పడుతున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల మెడకు ఉరితాడు బిగించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. ఇవి పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి కట్టు బానిసలుగా చేసేందుకు ఉద్దేశించబడినదన్నారు.నాలుగు లేబర్ కోడు ల రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను నిలిపి వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం వేతనం 26 వేలు చెల్లించాలని తదితర చట్టబద్ధ హక్కులు సౌకర్యాలను అమలు చేయాలని తదితర 17 డిమాండ్ల తో



జులై 9న సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్ని విభాగాల కార్మికులు సమ్మెలో భాగస్వామ్యం కావాలని కోరారు.బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేంటనే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పరిశ్రమలను పరిరక్షిస్తామని కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోగా కోట్లాది ఉద్యోగాలను తొలగించారన్నారు ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేయబడిన రైల్వే ,ఇన్సూరెన్స్, పోర్టులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని కారుచౌకగా తన మిత్రులైన అంబానీ, ఆదానీలకు అమ్మి వేస్తున్నారన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానములో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. దేశంలో 80% శాతం ఉన్న కార్మిక వర్గాన్ని పారిశ్రామిక వేతలకు, కార్పొరేట్ సంస్థల వద్ద కట్టు బానిసలుగా మార్చే కుట్రలకు ఒడిగట్టిందన్నారు.నాలుగు లేబర్ కోడుల రద్దు, దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ ,ఉద్యోగ భద్రత ,వేతనాల పెరుగుదల, ఉపాధి, దేశ ప్రయోజనాల కోసం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్న మోడీ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ఐఎఫ్టియు నాయకులు జి కుమార్, ఆర్ రాయమల్లు, డి రవిందర్, ఓ సుధాకర్, డి సత్యం పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం మానేద్దాం భూమిని కాపాడుకుందాం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత




**పెద్దపల్లి టౌన్ జూలై 03 అక్షరం న్యూస్**
అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవ సందర్భంగా ఈరోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తరపున జిల్లా కోర్టు ఆవరణ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సదస్సులో కే.స్వప్న రాణి సెక్రటరీ జిల్లా న్యాయసేవాధికార సంస్థ పెద్దపల్లి లక్ష్మి భాస్కర్ కోటగిరి శ్రీనివాస్ అధ్యక్ష కార్యదర్శులు మరియు ఇతర న్యాయవాదులు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు కక్షిదారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గురువారం నుంచి కోర్టులో ప్లాస్టిక్ ను నిషేధించాలని ఈ సందర్భంగా కోర్టుకు వస్తున్న అడ్వకేట్స్ గాని స్టాఫ్స్ గాని అలాగే పబ్లిక్ గాని ఎవరైతే కోర్టు వస్తున్నారో వాళ్ళ అవసరాల నిమిత్తం ప్లాస్టిక్ క్యారీ చేస్తే మాత్రం కోర్టు లోపలికి అనుమతించడం కాబట్టి ఈ విషయం గుర్తుంచుకొని ప్లాస్టిక్ కవర్స్ బదులు క్లాత్ బ్యాగ్స్ కానీ జ్యూట్ బ్యాగులు తీసుకొని కోర్టుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు నేటి నుండి కోర్టుకు ఎవరైనా ప్లాస్టిక్ బ్యాగ్ తో వస్తే వారిని కోర్టు లోపలికి అనుమతించం ఎందుకంటే ప్లాస్టిక్ వల్ల భవిష్యత్తులో మానవాళికి ప్రమాదం పొంచి ఉందో అలాగే జీవరాశులకు పశువులకు కూడా ప్లాస్టిక్ వల్ల ఎంత ఇబ్బంది అవుతుందో మనం అందరం గమనించాలని పశువులు రోడ్లపై పడవేసిన ప్లాస్టిక్ బాటిల్స్ కానీ ప్లాస్టిక్ కవర్స్ కానీయండి తిని చాలా ఇబ్బంది పడి చనిపోయిన సందర్భాలను మనం చూస్తూనే ఉన్నాము అన్నారు అలాగే పర్యావరణాన్ని మనం ఎలాగైతే కాపాడుకుంటున్నామో అలాగే ప్లాస్టిక్ కూడా బ్యాన్ చేసుకొని పేపర్ బ్యాగ్స్ గాని కవర్ బ్యాగ్స్ గాని వాడుకోవాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని కోరారు అలాగే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు

# క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## క్యాన్సర్ స్క్రీనింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -03 అక్షరం న్యూస్**
క్యాన్సర్ నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోహిణి ఫౌండేషన్ ద్వారా 10 గ్రామాలలో పర్యటించి 2 వేల కు పైగా ప్రజలను క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని అన్నారు. ప్రజల అలవాట్ల ఆధారంగా పరీక్షలు నిర్వహించి 104 మందికి క్యాన్సర్ గుర్తించామని, వీరిలో 90 మంది స్టేజి 3, స్టేజి 4 దశలో ఉన్నారని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి క్యాన్సర్ వల్నరబుల్ ఉన్న ప్రజలకు అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ రంగంలోని క్యాన్సర్ చికిత్స అందించే ఆసుపత్రులతో కోఆర్డినేట్ చేసుకుంటూ క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందేలా చూడాలని అన్నారు.30 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు గల వారిని ఎన్.సి.డి సర్వే లో భాగంగా నోటి క్యాన్సర్ లక్షణాలు పరిశీలించి, అనుమానితులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. క్యాన్సర్ రోగులకు చికిత్స అందించిన తర్వాత మళ్ళీ చెడు అలవాట్లు బారినపడకుండా కౌన్సెలింగ్ అందించాలని అన్నారు. ాన్సర్ కేసులు గుర్తించిన రోగులకు ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని, సరైన చికిత్స తీసుకుంటూ అలవాట్లు మార్చుకుంటే నయం చేయవచ్చని భరోసా కల్పించాలని అన్నారు. కొత్త క్యాన్సర్ కేసులు రాకుండా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ాలో 8 లక్షల జనాభా ఉందని, 5 వేల వరకు క్యాన్సర్ కేసులు ఉండే ఆస్కారం ఉంటుందని, వీరికి ఎటువంటి చికిత్స అందించాలి, గుర్తింపు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసిన పెద్దపల్లి ఆస్పత్రి వైద్య బృందం

## -అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై - 03: అక్షరం న్యూస్‌బీ**
క్లిష్టమైన సర్జరీలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అభినందిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 31 సంవత్సరాల మహిళ పోతుల స్రవంతి గత కొంత కాలంగా గ్లాడ్ బ్లాడర్ లో స్టోన్స్ తో కడుపు నొప్పి, వాంతులు లాంటి సమస్యలతో బాధ పడుతుంది. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో లాప్రో స్కోపిక్ ద్వారా గ్లాడ్ బ్లాడర్ సర్జరీ లు నిర్వహిస్తున్నారని తెలుసుకొని, మూడు రోజుల క్రితం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ నం సంప్రదించారు .ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంటనే స్పందించి అవసరమైన రక్త పరీక్షలు, స్కానింగ్, 2డి ఎకో లాంటి పరీక్షలు నిర్వహించి పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని, గురువారం విజయవంతంగా లాప్రో స్కోపిక్ సర్జరీ చేయడం జరిగింది. ఇలాంటి కార్పొరేట్ సర్జరీ లు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం వల్ల పెద్దపల్లి లో ని పేద ప్రజలకు చాలా ఉపయోగకరంగా వుంది అని పేషెంట్ బంధువులు సంతృప్తి వ్యక్తం చేసారు. అదే విధంగా పెద్దపల్లిలో ఉండే 36 సంవత్సరాల గద్దం కవిత, గర్భ సంచిలో గడ్డలతో తీవ్ర రక్త శ్రావంతో గత కొంత కాలంగా బాధ పడుతున్నది. ఇట్టి పేషెంట్ డా. అనసూయ, డా. శ్రీధర్ లను సంప్రదించగా వారు వెంటనే స్పందించి సదరు పేషెంట్ ను అడ్మిట్ చేసుకొని స్కానింగ్, 2 డి ఎకో, రక్త పరీక్షలు చేశారు. సదరు మహిళకు గతంలో మూడు పెద్ద ఆపరేషన్ లు జరిగినాయి. ఇలాంటి పేషెంట్ కు 4వ ఆపరేషన్ చేసినప్పుడు పేగులు, ముత్రాశయం గర్భ సంచికి అత్తుకొని ఉండడం వలన ఈ నాలుగో ఆపరేషన్ సంక్లిష్టంగా ఉంటుంది. ఈ పేషెంట్ కు డా. అనసూయ, డా. స్వాతి, డా. శ్రీధర్ వైద్యం బృందం ఈ సర్జరీ ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న నవ జాత శిశు కేంద్రం లో ఈ రోజె పది మంది నవ జాత శిశువు లు చికిత్స పొందుతున్నారు. దీనిలో ఒక శిశువు కు సి పాప్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం కూడా జరుగుతుంది. ఇలాంటి అన్ని రకాల వైద్య సేవలు పెద్దపల్లి జిల్లా ప్రజలు వినియోగించు కోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయుల కృషి**
**పి.హెచ్.సి లో ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**
**అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు నాటాలి**
**మండలంలో నీటి కాల్వలలో సిల్ట్ పూర్తి స్థాయిలో తొలగించాలి**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -03 అక్షరం న్యూస్**
గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించారు. లిపాలకుర్తి మండలం లోని కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, రామారావు పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, జయ్యారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎస్సీ సంక్షేమ హాస్టల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుట్నూరు గ్రామంలో ఉన్న కేజీబీవీ ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయం, కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీలి చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. రాబోయే మార్చి నాటికి ప్రతి ప్రాథమిక విద్యార్థి చదవడం, రాయడం , చదివింది అర్థం చేసుకోవడం, బేసిక్ మ్యాథ్స్ చేసేలా తయారు చేయాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. మండలంలో పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్నారు. కొత్తపల్లి ఎం.పి.యూ.పి.ఎస్ లో అదనపు వాష్ బేసిన్, ఇంటర్ లాకింగ్ టైల్స్ వేయాలని, జయ్యారం జడ్పి.హెచ్.ఎస్. లో గ్రౌండ్ లెవెలింగ్, స్టేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని, మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

జయ్యారం ఎస్సి హస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్నూరు లో మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సి హస్టల్ అదనపు డార్మటరీ, డైనింగ్ హాల్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జయ్యారం గ్రామ పంచాయతీ తాత్కాలికంగా పాఠశాలలోని అదనపు తరగతిలోకి మార్చాలని అన్నారు. కేజీబీవీ పుట్నూరు లో అదనపు డ్రైనేజీ లైన్, లైటింగ్ , సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని అన్నారు. 400 నుంచి 600 చదరపు గజాల లోపు ఇంటి నిర్మాణం ఉండాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సకాలంలో పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. పుట్నూరు పి.హెచ్.సి లో సాధారణ ప్రసవాలు జరగాలని అన్నారు. గర్భిణీ మహిళలను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పక్కగా నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించాలని, డయాగ్నొస్టిక్ హబ్ వద్ద వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు రోగుల నుంచి శాంపిల్స్ సేకరణ, తరలింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. అయూష్ విభాగంలో వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సీజనల్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. పి.హెచ్.సి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు కు ప్రతి మండల అగ్రికల్చర్ పరిధిలో నిర్దేశించిన లక్ష్యం మేరకు సాగు జరగాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం కింద మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం పనులు వేగవంతం చేయాలని అన్నారు. రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ లో ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. మండలంలోని నీటిపారుదల కాలువలలో సెంటు తొలగింపు పనులు పూర్తి చేయాలని అన్నారు. మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పుట్నూరు లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థితిగతుల పై నివేదిక అందించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. రామ్మోహన్ చారి, మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఎం.ఈ.ఓ. విమల, హౌసింగ్ డీఈ దస్తగిరి, ఏఈ పంచాయతీ రాజ్ రుషి కేష్, ఎంపీ ఓ సుదర్శన్, వైద్య అధికారులు డాక్టర్ సాయి సూర్య, కేజీబీవీ ప్రత్యేక అధికారి డి స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోన్ బీమా, ప్రమాద బీమా ద్వారా మహిళా సంఘాలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల చొప్పున బీమా చెల్లింపు**
**సహజ మరణాలు పొందిన 85 మంది మహిళల రుణాల క్రింద రూ. 79 లక్షల 96 వేల 861 చెల్లింపు**
**లోన్ బీమా ప్రమాద బీమా పథకం పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -03 అక్షరం న్యూస్**
ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 91 మహిళలకు కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల క్లెయిమ్ చెల్లించడం జరిగిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వయం సహాయక మహిళా సంఘాల్లోని మహిళలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తూ లోన్ బీమా-ప్రమాద బీమా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల్లోని మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రమాద బీమా పథకం కింద నామినీ కు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ సహజంగా మరణిస్తే గరిష్టంగా 2 లక్షల రూపాయల వరకు ఆ రుణాలు చెల్లించేలా లోన్ బీమా ఉంటుందని అన్నారు. ప్రమాదంలో ఒకవేళ మహిళకు శాశ్వత అంగవైకల్యం 50 శాతం పైగా ఏర్పడితే 5 లక్షల రూపాయల వరకు బీమా వస్తుందని కలెక్టర్ తెలిపారు.మహిళా సభ్యుల సహజ మరణాలు మంథని నియోజకవర్గం పరిధిలో 18, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో 42, రామగుండం నియోజకవర్గ పరిధిలో 16, ధర్మారం మండల పరిధిలో 7 జరిగాయని, ప్రమాదవశాత్తు మరణాలు మంథనిలో 1, పెద్దపల్లిలో 4, రామగుండంలో 1 జరిగాయని కలెక్టర్ తెలిపారు.మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటివరకు రుణాలు తీసుకున్న 85 మంది మహిళలు సహజంగా మరణిస్తే లోన్ బీమా కింద వారి రుణాలు 79 లక్షల 96 వేల 861 రూపాయలను బీమా సొమ్ముతో చెల్లించామని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన 6 మహిళా సభ్యుల నామినీలకు 10 లక్షల రూపాయల చొప్పున మొత్తం 60 లక్షల రూపాయలు బీమా సొమ్ము చెల్లించామని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సహజ ప్రమాదవశాత్తు మరణాలు కలిపి 91 మంది మహిళ సంఘ సభ్యులు మరణిస్తే వారికి లోన్ బీమా ప్రమాద బీమా పథకం క్రింద కోటి 39 లక్షలు 96 వేల 861 రూపాయల చెల్లింపు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

**.... జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్**
**లిలిత్వరలో స్కానింగ్ పరికరం, ఫోటో థెరపి, వార్మర్ల ఏర్పాటు**
**లిలిసామాజిక ఆసుపత్రి, ఎం.సి.హెచ్ లో బయో మెట్రిక్ అటెండెన్స్, సిసి కేమేరాల ఏర్పాటు**
**లిలిమంథని సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై -03 : అక్షరం న్యూస్**
రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని లిజిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌లి అన్నారు.గురువారం లిజిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌లి మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ,లి గత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ సుస్థిరం చేసుకోవాలి

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -03 అక్షరం న్యూస్**
మహిళలకు నెల నెలా ఆదాయం లభించేలా మార్కెట్ లో స్థానం సుస్థిరం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డి.ఆర్.డి.ఏ కార్యాలయాన్ని సందర్శించారు. రిజెన్ ఆర్ట్స్ శిక్షణ పోందిన మహిళలు ఎటువంటి యంత్రాల సాయం లేకుండా చేతితో తయారు చేసిన వస్తువులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య పెద్దపల్లి ఆధ్వర్యంలో వివిధ స్వశక్తి సంఘాలకు చెందిన 30 మందికి మహిళలు రెజిన్ ఆర్ట్స్ లో శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. రెజిన్ ఆర్ట్స్ శిక్షణ నేర్చుకున్న మహిళలు ఆర్టికల్స్ తయారు చేసి నెల నెలా ఆదాయం పొందేలా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, డి.పి.ఎం.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

### చేసిన ...ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/ వైరా (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశింది మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడి కళ సహకారం చేయాలని ఉద్దేశంతో ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో నివాస గృహం లేకుండా నివసించకూడదని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని పెద్దలు మరియు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు వారి ఆలోచన విధానాలతో ఈ రాష్ట్రంలో ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో అధిక సంఖ్యలో పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడంతో పాటు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయిన కేసీఆర్ ఫామ్ హౌస్ లో పడుకున్నాడు కానీ ఈ రాష్ట్రాన్ని ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తూ ప్రజా పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు బురదజల్లే కార్యక్రమం చేస్తుంది. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి ముందంజలో ఉంటుందని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, బిడికే రత్నం, శ్రీరామనేని తిరుపతిరావు, దర్నా రాజశేఖర్, గరిడేపల్లి కిషోర్, కొప్పురావూరి శబరి నాథ్ ,కర్నాటి హనుమంతరావు, తెళ్ళూరి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు....

# రఘునాదపల్లి తహసీల్దార్ పణి కిషోర్ బాధ్యతల స్వీకరణ

**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 03**

రఘు నాద పల్లి తహసీల్దార్గా పణి కిషోర్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఇం తకు ముందు ఇక్కడ తహసీల్దార్గా పనిచేసిన మోహ్మాన్ ముఖ్తబ పట్టుమని పది నెలలు కుడా కాక ముందే కలెక్టర్ బదిలీ వేటు వేసి నర్మెటకు పోస్టింగ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. బచ్చన్నపేట డిప్యూటీ తహసీల్దార్ గా పని చేసిన పణి కిషోర్ పదోన్నతిపై రఘునాదపల్లి తహసీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పణి కిషోర్ మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కరానికి అంకిత భావంతో కృషి చేస్తానని అన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంకలు తెలిపారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్)జూలై 03:**

దేశ వ్యాప్తంగా ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి మంచాల మల్లేష్ అధ్యక్షత వహించగా, రాపర్తి రాజు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఈ నెల 9న దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపుకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, అన్ని వర్గాల కార్మికులు, కూలీలు, జీపీ, హమాలీ, అంగన్వాడీ కార్మికులు సమ్మెలో అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య చందు నాయక్. గంగాపురం మహేందర్, పొదల నాగరాజు, మైలారం వెంకటేశ్వర్లు, ఇంజ వెంకట స్వామి, నామాల యాదగిరి, లవక మార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి....





### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### గత 18 నెలల కాలంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి 1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు..

### కూసుమంచి మండలంలో 5.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం..

### ఆర్థిక పరిస్థితి బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు..

### కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం - కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.



ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు...

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

### రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)**

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, గురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు సి.ఆర్.ఆర్.(ఎస్.సి.పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని, దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ అశోక్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, వేపకుంట్ల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎలక్ట్రిక్ షాక్ వల్లే లైరా దేవీ జాతరలో తొక్కిసలాట జరిగిందా?

**పనాజీ:** గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఇంతకీ ఏం జరిగిందో తెలుసుకుందాం. శనివారం తెల్లవారు జామున సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది.జాతరలో భాగంగా ఆలయ సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం. ఇక కొందరు ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో.. భక్తలు అక్కడే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసిపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

తొక్కిసలాట సమయంలో భక్తులు ఒకర్ని ఒకరు తొసుకుంటూ వెళ్లే ప్రయత్నం చేశారు. జనాన్ని నియంత్రించే వ్యవస్థ లేకపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు భావిస్తున్నారు. బహుశా ఎలక్ట్రిక్ షాక్ వల్ల జనం తొక్కిసలాటకు గురై ఉంటారని సీఎం ప్రమోద్ సావంత్ పేర్కొన్నారు. కానీ సీఎం వ్యాఖ్యలకు ఎటువంటి నిర్ధారణ జరగలేదు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి గాయపడ్డవారిని గోవా మెడికల్ కాలేజీ, నార్త్ గోవా జిల్లా ఆస్పత్రికి తరలించారు.గోవాలో లైరా దేవి జాతర చాలా ఫేమస్. ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి మే నెల మధ్యలో లైరా దేవి జాతర నిర్వహిస్తారు. పార్వతీదేవికి ప్రతిరూపంగా లైరాదేవిని కొలుస్తారు. గోవా జానపద సంస్కృతిలో ఏడుగురు అక్కాచెల్లెల్లలో లైరా దేవి ఒకరు. ఈ జాతరలో పాల్గొనేందుకు గోవాతో పాటు మహారాష్ట్ర, కర్నాటక నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో వస్తుంటారు.గోవాలో విషాదం చోటుచేసుకున్నది. శిర్గావ్‌లోని లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు మృతిచెందగా, మరో ఆల యంలో తొక్కిసలాట.. ఆరుగురు మృతి, 50 మందికి తీవ్రగాయాలు తిరువనంతపురం: గోవాలో విషాదం చోటుచేసు కున్నది. శిర్గావ్‌లోని లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు మృతిచెందగా, మరో 50 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. లైరా దేవి ఆల యంలో ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజు వైభవంగా జాతర జరుగుతుంది. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఆలయ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన దవాఖానకు తరలించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. కాగా, తొక్కిసలాట జరగడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు అధికసంఖ్యలో భక్తులు రావడంతోపాటు వారిని నియంత్రించడానికి సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.





## అది యూరిన్ కాదు అమృతం..

### పరేష్ రావల్ దారిలోనే అను అగర్వాల్





'శంకర్ దాదా ఎంబిబిఎస్', 'శంకర్ దాదా జిందాబాద్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన పరేష్ రావెల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన శంకర్ దాదా ఎంబీబీఎస్ చిత్రంలో ఎంతగా అలరించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగులోనే కాకుండా పరేష్ రావల్ హిందీలోను చాలా సినిమాలు చేశారు. అయితే పరేష్ రావల్ ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేసి హాట్ టాపిక్ అయ్యాడు. తన మోకాలికి గాయం అయ్యిందని, దాని నుంచి కోలుకోవడానికి తాను యూరిన్ తాగినట్లు చెప్పుకొచ్చాడు. బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ తండ్రి, సీనియర్ స్టంట్ డైరెక్టర్ వీరూ దేవగన్ సలహాతో యూరిన్ తాగినట్లు పరేష్ పేర్కొనగా, ఈ విషయం విని అందరు నోరెళ్లపెట్టారు.యూరిన్ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని, అలాంటి పని ఎవరు చేయోద్దంటూ వైద్యులు చెప్పుకొచ్చారు. అయితే పరేష్ రావెల్ బాటలో ఇప్పుడు అను అగర్వాల్ నడిచిందట. ఆయన వ్యాఖ్యలకి మద్దతుగా ఈమె చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. తాను కూడా యూరిన్ తాగినట్లు హీరోయిన్ అను అగర్వాల్ తెలిపారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా ఆషికి చిత్రం 1990లో విడుదల కాగా, ఆ సినిమాకు ప్రేక్షకులు ఎంతో మంది ఫిదా అయ్యారు. అందులో అను అగర్వాల్ హీరోయిన్. ఈ సినిమాతో ఆమె మంచి పేరు తెచ్చుకుంది. అయితే తాను యారిన్ తాగడం గురించి మాట్లాడుతూ.. యూరిన్ తాగడం యోగాలో ఒక ముద్ర అని చెప్పుకొచ్చారు. యూరిన్ తాగడం వల్ల ముఖం మీద ముడతలు పోతాయని ఆవిడ పేర్కొన్నారు. చాలా మందికి యూరిన్ తాగడం వల్ల వచ్చే ప్రయోజనాలు తెలియదు. తెలిసినా నిర్లక్ష్యం వహిస్తున్నారో%ౌ% లేదంటే అవగాహన లేదో తెలియదు కాని యూరిన్ తాగడాన్ని ఆమ్రోలి అంటారు. ఇది యోగాలో ఒక ముద్ర కాగా, దానిని నేను ప్రాక్టీస్ చేశారు. మనం యూరిన్‌లో కొంత తీసుకుంటే మంచిది. యాంటీ ఏజింగ్ విషయంలో హెల్ప్ అవుతుంది. వ్యక్తిగతంగా నాకు ఆరోగ్య పరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది" అని చెప్పారు. అయితే వైద్యులు తాగొద్దంటున్నారు కదా అని అడగ్గా.. సైన్స్ ఎప్పటిది? 200 ఏళ్ళు?? యోగా 1000 ఏళ్ల నుంచి ఉంది. మీరు రెండిటిలో దేనిని నమ్ముతారు అని తిరిగి ప్రశ్నించింది.

## కుటుంబ నియంత్రణలో మగాళ్ల వెనకడుగు

### జిల్లా వ్యాప్తంగా 0.7 శాతం మందే ముందుకు పతులకు కు.ని వద్దంటున్న సతులు





**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

ప్రతి దాంట్లో లేడీసే ఫస్ట్.. అని ఏ సందర్భంలో అన్నారో గానీ, ప్రేమ, ఆప్యాయతలు చూపించడంతో పాటు కుటుంబం లాంటి సమాజాన్ని కాపాడటంలోనూ నారీమణులే ముందుంటున్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలే కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతమున్న ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా ఇద్దరు పిల్లలే ముద్దు..ఆ తరువాత వద్దు అంటూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో పురుషులకంటే అతివలే అధికంగా ఉన్నారు. వైద్యులు భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ ఇచ్చినా కూడా పురుషులు ఈ విషయంలో ముందుకు రావ డం లేదు. మరోవైపు కొందరు మహిళలు తమ భర్తలకు శస్త్ర చికిత్స వద్దంటూ తమకు మాత్రమే చేయాలని చెబుతున్నారు. జిల్లాలోని సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రిలో గతేడాది జనవరి నుంచి నేటి వరకు 325 కు.ని ఆపరేషన్లు నిర్వహించగా, అందులో ఒక్కరంటే ఒక్కరూ కూడా పురుషులు లేకపోవడం గమనార్హం ౦.ఒక్కశాతం కూడా లేరు.. కుటుంబ నియంత్రణకోసం భార్యాభర్తలు ముఖ్యంగా రెండు పద్ధతులను అనుసరిస్తుంటారు. అందులో మొదటిది ఒక బిడ్డ పుట్టిన తరువాత ఆ బిడ్డకు సరైన పోషకాలు అందించిన అనంతరం మొదటి బిడ్డకు రెండో బిడ్డకు మధ్యలో రెండు నుంచి మూడేండ్ల గ్యాప్‌ను టెంపరరీ పద్ధతిగా పేర్కొంటారు. ఒక్కరూ లేదా ఇద్దరు సంతానం కలిగిన తరువాత శాశ్వతంగా పిల్లలు వద్దనుకునే దంపతులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండటం గమనార్హం. మహిళలకు ట్యూబెక్టమీ, పురుషులకు వాసెక్టమీ శస్త్ర చికిత్సల ద్వారా కుటుంబ నియంత్రణ చేస్తారు. ముందుగా భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చిన తరువాత ఇద్దరిని వైద్యులు ఒప్పిస్తారు. భార్యాభర్తలిద్దరూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచిస్తారు. చాలా మంది పురుషులు కుటుంబ నియంత్రణకు ముందుకు రావడం లేదు. తమ భర్తలకు కుటుంబ నియంత్రణ వద్దని తానే చేసుకుంటానని చాలా మంది భార్యలు కుటుంబ నియంత్రణకు ముందుకొస్తున్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా గతేడాది మార్చి నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 9,626 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించగా వారిలో 9552 మంది మహిళలు కు.ని ఆపరేషన్లు చేయించుకున్నారు. కేవలం 74 మంది పురుషులు మాత్రమే కుటుంబ నియంత్రణ చేయించుకున్నారు. ఏడాది కాలంలో కనీసం ఒక్కశాతం పురుషులు కూడా శస్త్రచికిత్స చేయించుకోలేదు. జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, కింగ్‌కోటీలోని జిల్లా ఆసుపత్రితో పాటు నిలోఫర్, పేట్లబుర్జ్, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రుల్లో సైతం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. పురుషులకు నిర్వహించే కుటుంబ నియంత్రణలో చర్మాన్ని కత్తిరించకుండా(నో స్కల్‌పెల్) తేలికపాటి శస్త్ర చికిత్సను అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయం తెలియక చాలా మంది పురుషులు అపోహలకు గురై కు.ని ప్రభావం తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. మరోవైపు తమ కుమారుడికి కు.ని చేస్తే తమ వంశం పరువు పోతుందనే భ్రమలో చాలా మంది తల్లిదండ్రులు అపోహలకు గురవుతున్నారు. అవగాహన పెంచుకోండి.. జీవన ప్రమాణాలు రోజురోజుకు మారుతున్న తరుణంలో పిల్లల విషయంలో భార్యాభర్తలు ప్లానింగ్ చేసుకోవడం ముఖ్యం. చిన్న కుటుంబం చింతలేన్ని కుటుంబమనే నినాదంతో ముందుకుసాగాలి. కుటుంబ నియంత్రణలో ఎలాంటి అపోహలు లేకుండా మహిళలతో పాటు పురుషులు కూడా ముందుకు రావాలి. చదువుకున్న పురుషులు సైతం ఈ విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. సమాజానికి మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు రండి.

## ఆన్‌లైన్ స్నేహమా.. ఆలోచించు మిత్రమా!

### స్నేహమంటూ నమ్మించి వ్యాపారిని బురిడి కొట్టించిన యువతి

### రూ.33 లక్షలతో పరారీ..



**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

కొత్త స్నేహితుల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతు న్నారా నిండా మునగడం ఖాయం. ఫ్రెండ్‌షిఫ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన వెబ్‌సైట్లు, యాప్‌లోకి వెళ్లి ముక్కూమొహం తెలియని వారితో స్నేహం చేస్తే అసలుకే మోసం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని సైబర్ నిపుణు లు పేర్కొంటున్నారు. ఇప్పటికే సైబర్‌నేరగాళ్లు ఉద్యోగాలు, స్టాక్ ట్రేడింగ్, పెండ్లిళ్లు, ఇన్సూరెన్స్, రుణాలంటూ వివిధ రకాలుగా నమ్మించి మోసం చేస్తున్న విషయం తెలిసిందే.తాజాగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రా మ్ వంటి సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌పై ఫైండ్ న్యూ ఫ్రెండ్స్ ఇన్ ఆన్‌లైన్ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ ప్రకట నలు చూసి కొందరు నిజమని నమ్మేస్తున్నారు. అందులోనూ అందమైన అమ్మాయిల ఫొటోలు పెట్టుకొని సైబర్‌నేరగాళ్లు పరిచయాలు చేసుకుంటున్నారు. స్నేహం పెరిగిన తరువాత అమ్మా యిల్లా మాట్లా డుతూ మోసాలకు తెరలేపు తున్నారు. మొదట్లో ఇలాంటి మోసాలు చాలా జరిగేవి. అయితే వీటిపై అవగాహన పెరగడంతో చాలా మంది ఆ స్నేహాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తిరిగి ఈ తరహా మోసాలు ప్రారంభమ య్యాయి.33 లక్షలు కొట్టేసింది..! మీర్‌పేట్‌కు చెందిన ఒక వ్యాపారి ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా ఫైండ్ న్యూ ఫ్రెండ్ ఇన్ ఆన్‌లైన్ అనే ప్రకటన కన్పించింది. దానిని క్లిక్ చేయడంతో యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. యాప్ డౌన్‌లోడ్ కాగానే రాశి పేరుతో ఒక యువతి కాంటాక్టు అయ్యింది. 15 రోజుల పాటు బాగానే మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య స్నేహం బలపడింది. ఆ తరువాత ఆ యువతి తనకు అర్జెంట్‌గా డబ్బు అవసరముందని, తన ఆస్తిని అమ్మకానికి పెట్టానని, దానిని అమ్మగానే డబ్బు ఇస్తానంటూ నమ్మించింది. వారం పది రోజులకోసారి డబ్బులు అడుగుతూనే మరోవైపు స్నేహం కొనసాగిం చింది.ఇలా 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ వరకు డబ్బులు అవసరమున్నాయంటూ నమ్మిస్తూ 8 నెలల్లో రూ. 33.12 లక్షలు కాజేసింది. అయితే డబ్బులు లేవనప్పుడల్లా యువతి అలిగినట్టు నటించడంతో ఎక్కడ స్నేహం కట్ చేస్తుందోనని భయపడిన బాధితుడు అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చాడు. అయినా ఈ నగదు అప్పుగా ఇచ్చానని.. తిరిగి వస్తుందన్న భ్రమలో ఉన్నాడు.తీరా తీసుకున్న నగదు ఇవ్వాలని యువతిని కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. ఈ విషయమై బాధితుడు ఆరా తీయగా పక్కా స్నేహం ముసుగులో నగదు కాజేసిందని గుర్తించి రాచకొండ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## భద్రత లేని భాగ్యనగరి.. కుటుంబంతో కలిసి స్వేచ్ఛగా బయటకు వెళ్లలేని పరిస్థితులు!

**భద్రతను గాలికొదిలిన సర్కారు**

**పూటకోచోట అఘాయిత్యాలు**

**కుటుంబంతో ఉన్న యువతిని వెంబడించి వేధించిన అకతాయిలు**


**'నన్నే నీ భర్తనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ భర్త ఎదుటే భార్యకు వేధింపులు.. బీరు బాటిళ్లు పట్టుకొని అటకాయింపు**

**బేగంపేట నుంచి రహ్మత్‌నగర్ వరకు వెంటపడి భర్తపై దాడి**

**ముగ్గురి అరెస్ట్ .. మధురానగర్ ఠాణాలో కేసు నమోదు**

**హైదరాబాద్ అక్షరం న్యూస్:**

నిన్నమొన్నటి దాకా మహిళలవైపు కన్నెత్తి చూడాలంటేనే వణికిన నగరం.. ఇప్పుడు ఆకతాయిల వేధింపులతో నిత్యం వార్తల్లో నానుతున్నది. షీ-టీముల నిఘా, పటిష్ట భద్రతావ్యవస్థతో మహిళల రక్షణకు కొత్త అర్థం చెప్పిన హైదరాబాద్.. ఇప్పుడు అభద్రతతో తల్లడిల్లుతున్నది. కుటుంబంతో కలిసి బయటకు వచ్చిన ఓ మహిళను ఆకతాయిలు వేధించారు. ఇంటివరకు వెంబడించారు. అడ్డొచ్చిన భర్తపై బీరుబాటిళ్లతో దాడి చేశారు. పోలీసులు వస్తారేమోనన్న జంకు లేదు. కుటుంబ సభ్యులున్నారన్న వెరపు లేదు. అంతా తమ రాజ్యం అన్నట్టే చెలరేగిపోయారు. చివరికి కుటుం బం ఫిర్యాదుతో ముగ్గురిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ ఆకతాయి మూకకు అంత ధైర్యం ఎక్కడినుంచి వచ్చింది? కామాంధులు బరితెగించేదాకా మన భద్రతావ్యవస్థ ఏం చేస్తున్నట్టు? ఏడాదిన్నరలో శాంతిభద్రతలు ఎందుకింతలా చట్టుబండలయ్యాయి? హత్యలు, అఘాయిత్యాలతో విశ్వనగరానికి రక్తపుమరకలెందుకు అంటుతున్నయ్? భాగ్యనగరి ఇలా అభద్రనగరిగా మారిపోయిందేమి? హైదరాబాద్‌లో కామాంధులు బరితెగించారు. భర్త ఎదుటే భార్యను వేధించారు. 'నన్నే నీ భర్త అనుకో.. నీ ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ దారికి అడ్డంగా నిలబడి బీరు బాటిళ్లతో బెదిరించారు. భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి పబ్‌కు వెళ్లి ఇంటికి తిరిగొస్తుండగా యువతిని వెంబడించారు. దౌర్జన్యానికి దిగి ఫోన్లతోపాటు బైక్‌ను లాక్కొని దాడికి పాల్పడ్డారు. బాధిత కుటుంబం డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో ముగ్గురు కామాంధులను కటకటాల్లోకి నెట్టారు పోలీసులు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలుకు చెందిన ఒక యువతి (29) తన భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి రహ్మత్‌నగర్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం ఆ యువతి తన భర్త, మరిది, ఆడపడుచు, తమ బంధువుల స్నేహితుడితో కలిసి బేగంపేటలోని క్లబ్-8 అనే పబ్‌కు వెళ్లారు. అనంతరం రాత్రి 11.40 గంటల సమయంలో పబ్ నుంచి బయటకు వస్తుండగా కామాంధులు అడ్డగించారు. తాను భర్తతో కలిసి వచ్చానని యువతి చెప్పగా.. 'నన్నే నీ భర్త అనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ వేధించారు. బీరు బాటిళ్లు చేతబట్టుకొని బెదిరించారు. బేగంపేట నుంచి రహ్మత్‌నగర్‌లోని ఇంటికొచ్చే వరకూ దారిపొడవు నా ఆ కామాంధులు వెకిలిచేష్టలతో వెంబడిస్తూ వేధించారు. అనంతరం యువతిని ఇంట్లో దిగబెట్టిన ఆమె భర్త.. తన స్నేహితుడ్ని డ్రాప్ చేయడానికి మాదాపూర్ వెళ్తుండగా.. ఆ ముగ్గురు వ్యక్తులు ఎస్ఆర్‌నగర్ మెట్రోస్టేషన్ వద్ద అడ్డగించి దాడికి పాల్పడ్డారు. వారు ప్రయాణించే బైక్‌తోపాటు ఫోన్లను బలవంతంగా లాక్కున్నారు. డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. డీ సంపత్ (28), సందీప్ (28), ఉమేశ్ (28)లను అరెస్టు చేశారు.కట్టుకున్నోడే కడతేర్చాడు! బీ పిల్లల్లేరని, ఆస్తి తగాదాలతో నిత్యం వేధింపులు.. తమకు సంతానం లేకపోవడంపై కుటుంబ సభ్యుల నుంచి సూటిపోటి మాటలు, దానికితోడు అన్నదమ్ములతో ఆస్తి తగాదాలు.. అన్నింటికీ భార్యే కారణమని భావించిన భర్త ఆమెను కడతేర్చాడు. ఇంట్లోనే ఉరివేసి తాళం వేసుకుని వెళ్లిపోయాడు. వారం తర్వాత తాళం పగులగొట్టిన పోలీసులకు ఇంట్లో కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాలకు చెందిర అవుదుర్తి మహేందర్‌కు, గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మమత(35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి పిల్లలు లేరు. ఉపాధి కోసం మమత, మహేందర్ కరీంనగర్‌లో అద్దెకు ఉంటున్నారు. గత సంవత్సరం కాలంగా అత్త, మామలు వజ్రవ్వ, లక్ష్మణ్, మరుదులు అనిల్, వెంకటేశ్‌లతో మమతకు వేధింపులు ఎక్కువయ్యాయి. మహేందర్ కూడా వారికి వంతపాడటం ప్రారంభించాడు. ఆస్తి తగాదాతోపాటు సంతానం లేదంటూ



మానసికంగా వేధిస్తూ వచ్చారు. ఈ క్రమంలో మహేందర్ తన భార్యను చంపాలని నిర్ణయించుకుని, గత నెల 26న ఆమెను కొడిమ్యాలలోని తమ ఇంటికి తీసుకొచ్చాడు. ఇంట్లో తాడుతో మెడకు ఉరి వేసి హత్య చేశాడు. సాయంత్రం మమత కనపడడం లేదంటూ వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. దీంతో గత నెల 28న కరీంనగర్‌లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మమత తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహేందర్‌ను, అతని తల్లిదండ్రులను మమత గురించి నిలదీయగా దాటవేసే ప్రయత్నం చేశారు. అనుమానంతో శు క్రవారం కొడిమ్యాలలోని ఇంటి తాళాలు పగులగొట్టి చూడగా మమత మృతదేహం ఉన్నది. ఘటనా స్థలాన్ని డీఎస్పీ రఘుచందర్, సీఐ, ఎస్ఐ పరిశీలించి మృతదేహన్ని జగిత్యాల దవాఖానకు తరలించారు. మమత తల్లి రాచకొండ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేందర్‌తోపాటు వారి తల్లిదండ్రులు, ఇద్దరు తమ్ముళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

## జులై 5 న జూలూరుపాడు లో జరిగే ఏఐవైఎఫ్ జిల్లా 2 వ మహాసభను జయప్రదం చేయండి.

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 జులై/ అక్షరం న్యూస్: జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ జూలూరుపాడు లో ఈ నెల జూలై 5 న జరిగే మహాసభను జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించి ప్రచారం నిర్వహించిన జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 1959 మే 3 న ఆవిర్భవించిందని దేశం కోసం ప్రాణాలర్పన చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు లాంటి అమరవీరుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని యువజన హక్కుల సాధనకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలను ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ మహాసభల్లో ప్రధాన డిమాండ్లు :

జిల్లాలో పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 5000 /-రూపాయలు తక్షణమే ఇవ్వాలని. డ్రగ్స్ మత్తు పదార్థాలు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని. తదితర డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని తయారు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖయ్యూమ్, ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు గోపి, దిలీప్, భానోత్ శ్రీను, రసూల్, జావిద్, రవి,ఉదయ్, వెంకట్, రోహిత్, శ్రీకాంత్, హరీష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే సమ్మెను విజయవంతం చేయండి.

- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు %జీూజ% నాయకుల పిలుపు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 జులై/ అక్షరం న్యూస్: జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాపిత ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పోరేట్ హెడ్ ఆఫీస్ ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ల ను జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,ఏఐటియుసీ నుండి యర్రగాని కృష్ణయ్య, ఐ ఎన్ టి యు సి నుండి పితాంబరం,ఆల్బర్ట్ సిఐటియు టి యు సి ఐ నుండి పి సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను అత్యంత దుర్మార్గంగా రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించేస్తుందని విమర్శించారు.పోరాడే హక్కును,సమ్మె చేసే హక్కును,వేతనాల కోసం బీరసారాలడే హక్కులను లేకుండా చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు పెట్టబడుదారులకు దోచిపెట్టడానికి,సింగరేణి బొగ్గు బావులను బడా పెట్టుబడుదారులకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. పనిగంటలను పెంచి శ్రమదోపిడికి పాల్పడే ప్రయత్నాలు ను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడానికి, ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవడానికి ఈ నెల 9వ తేదీన జరగనున్న సమ్మెలో సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యదర్శి పై దాడి కి పాల్పడిన వైస్ చైర్మన్ పై కేసు నమోదు చేయాలి..



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 3 /అక్షరం న్యూస్ :-వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం నందు వివిధ హెూదాలలో పని చేస్తున్న సిబ్బంది అందరూ బుధవారం నాడు మహబూబ్ నగర్ వ్యవసాయ మార్కెట్ నందు హమాలీ యూనిఫారం విషయమై మార్కెట్ కార్యదర్శిపై వైస్ ఛైర్మన్ చేసిన దాడిని ఖండిస్తూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసినారు. కార్యదర్శిపై దాడికి పాల్పడిన వైస్ ఛైర్మన్ పై కేసు నమోదు చేయాలని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కె. అమరలింగేశ్వర రావు, గ్రేడ్ 3 కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఇతర సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజురీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి






- విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్.
- విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలుకు సిద్ధం అవ్వండి.
- విద్యా కాషాయీకరణ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదాం.
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ 3 జూలై/ అక్షరం న్యూస్ : విద్యార్థి ఉద్యమాల దిక్సూచి ఏఐఎస్ఎఫ్ అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ జిల్లా మహాసభ నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్అరుణ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలకుల చెర నుండి భరతమాత విముక్తి కోసం విద్యార్థులను అందరిని ఒక్క తాటిపైకి తీసుకురావటానికి లక్నో నగరాన బెనారస్ విశ్వవిద్యాలయంలో 1936 ఆగస్టు 12న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం అనంతరం విద్యారంగ సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఆనాటి నుండి నేటి వరకు సమరశీల ఉద్యమాలు కొనసాగిస్తున్న ఈ దేశ ప్రథమ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో విద్య ఉపాధి హక్కుల సాధనకై సమరశీల పోరాటాల కు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడుతుందని కేవలం డబ్బున్న వాడే విద్యను అభ్యసించే రోజులు రాబోతున్నాయని ఇటువంటి విద్యా వ్యతిరేక నూతన విద్యా విధానాన్ని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా దళిత గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి బిడ్డకు సమానమైన విద్యను అందించాలని డిగ్రీలు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్( బి ఎన్ ఈ జి ఏ ) అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూలి పూర్తిస్థాయి వార్డెన్లు లేక సంక్షేమ హాస్టల్లో సమస్యలతో విలియతాండనం చేస్తున్నాయని సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందన సమస్యల నిలయంగా ఉన్నాయని నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వర్క అజిత్, హరీష్, షాహిద్, రణధీర్ అధ్యక్షతన జరిగిన మహాసభలో మాజీ జిల్లా సహాయ కార్యదర్శి %ంఎ% చాంద్ పాషా, జిల్లా కార్యదర్శి ఎస్.కె పహీమ్ దాదా, అధ్యక్షుడు జర్పుల ఉపేందర్, గుండాల సుజన, పవన్ సాయి, నాగేంద్ర బాబు, బతుల సాయి, వినయ్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ మరియు సివిల్ ఆఫీస్ నందు జరిగిన గెట్ మీటింగ్ లో జూలై 9 సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి, జేఏసీ పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 3 జూలై /అక్షరం న్యూస్ : కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ మరియు సివిల్ ఆఫీస్ నందు జరిగిన ద్వారా సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ, ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికేఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని. కొత్తగూడెం ఏరియా, ఏరియా వర్క్ షాప్ ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఏఐటియుసి, సెంట్రల్ కమిటీ మెంబర్ జి.వీరస్వామి, సిఐటియు, బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, మాట్లాడుతూ 44 కోడ్స్ లను 4 కోడ్స్ గా కుదించి, విభజించి, కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని, ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని, దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని, మన భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని, మన సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర, ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 నా జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ ఎండి గౌస్, బ్రాంచ్ కార్యదర్శి మే0గని అశోక్, సెంట్రల్ నాయకులు, పోశం శ్రీనివాస్, ఎం కొమురయ్య,సంఘవీర ఐమంత్స్, వెంకటస్వామి, ఫిట్ కార్యదర్శిలు కె.నటరాజ్ ఈ మోహన్ రెడ్డి, రవికుమార్, సాంబమూర్తి, ఫిట్ కార్యదర్శిలు మధు కృష్ణ, ఎస్కె హుమాయిన్, సంధబోయిన శ్రీనివాస్, రాజ్ కుమార్ గుమ్మడి మురళి, గుమ్మడివీరయ్య, బాబుదిన్, చందులాల్, వెంకట దుర్గ, పి. కృష్ణ, గోపాల్, మహేశ్వరరావు, సముద్రాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి-



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 3 / అక్షరం న్యూస్ :-కేసముద్రం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో గురువారం నాడు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఇంచార్జ్ ప్రభాకర్ కు సమ్మె నోటీసు ఇవ్వడమైనది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడికి గురి చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణను రాష్ట్రంలోని కార్మిక, ఉద్యోగ వర్గం జయప్రదం చేయాలని అన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గ శ్రమను బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం సమరశీల పోరాటల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ముందుకు తెచ్చింది పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చింది. ఈ కోడు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మికుల సంఘటిత శక్తిని బలహీనపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించక పోగా ఉన్న ఉద్యోగాలు ప్రైవేట్ పరం చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అత్యున్నత న్యాయస్థానం కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పినా కూడా కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికుల కడుపు కొడుతుందనిఅన్నారు. కనీస వేతనాలు అమలుకై కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోదులను రద్దు చేయాలని కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మండల అధ్యక్షులు జాటోత్ మంగీలాల్,మరియు బిర్రు కనక లక్ష్మి ,అక్బర్, కొమ్ము భాస్కర్, సంతోష్, సుగుణ, రమ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 6 వ తేదీన ఉప ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

- టీపీసీసీ సభ్యులు గుగులోతు దస్రు నాయక్



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 3 / అక్షరం న్యూస్ :-కాట్రపల్లి గ్రామం భవాని గడ్డ తండా ఈనెల 6 వ తేదీన కేసముద్రం మండల కేంద్రంలోని జరగబోయే భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చిన టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్. గురువారం నాడు కాట్రపల్లి గ్రామంలోని ఎస్సీ దళిత వాడలలో మరియు భవాని గడ్డ తండ జిల్లెల్ల తండా శివ శంకర్ నగర్ తండాలలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలను కలిసి వారు మాట్లాడుతూ. ఈనెల 6 వ తేదీన కేసముద్రం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేయుచున్న శుభ సందర్భంలో ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి , ప్రభుత్వ ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్, కి రాష్ట్ర గ్రామీణ శాఖ మాత్యులు దనసరి సీతక్కకి, స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కి, ఎంపీ బలరాం నాయక్ కి, స్వాగతం పలుకుతూ. కేసముద్రం మండల కేంద్రంలోని ఉన్న అన్ని గ్రామ గ్రామాల ప్రజలు దళిత గిరిజనులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, మరియు భవాని గడ్డ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం లో
# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)
రఘునాథపాలెం: మండల కేంద్రం లోని పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు . ఈ సందర్బంగా మంజూరు పత్రాలు అందుకున్న దేవ్వళ్ళ జ్యోతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి రాంబాబు నిర్మాణం యొక్క నియమాలను తెలిపారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ మరియు గ్రామం పెద్దలు పాల్గొని భూమి పూజ చేసారు.

# మట్టా ఆశా వర్ధంతి రోజున మొక్కలు నాటిన..
# తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/తల్లాడ (అక్షరంన్యూస్)
సత్తుపల్లి పట్టణం నందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సత్తుపల్లి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే చిన్న కుమార్తె ఆశా వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీసులో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ తో కలిసి మొక్కలు నాటిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎరి కృష్ణారావు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జమాల్, కె.పి, ధనకొండ ఉపేందర్, పాపారావు మరియు సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టా ఆషా వర్ధంతి కి తల్లాడ కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/ తల్లాడ (అక్షరంన్యూస్)
సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతుల కుమార్తె కీ "శే "లు చి " మట్టా ఆశా వర్ధంతి సందర్బంగా ఆశా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి.కిరణ్ కుమార్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, బుచ్చిబాబు, పాపారావు,కెపి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## లకావత్ వెంకన్న బాబు కి ఘన నివాళి అర్పించిన.. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/ తల్లాడ (అక్షరంన్యూస్)
దమ్మపేట మండలం నాగుపల్లె గ్రామానికి చెందిన లకావత్ వెంకన్న బాబు ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచెందారు. గురువారం నాగుల పల్లె గ్రామం లో లకావత్ వెంకన్న బాబు దశదిన కర్మ కార్యక్రమం వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, భూక్య అంజయ్య, పాపారావు, కెపి, బుచ్చిబాబు, ఉపేందర్, జమాల్ తదితరులుఉన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభను విజయవంతం చేయాలి

- ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్
- పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/తల్లాడ (అక్షరంన్యూస్)
ఈ నెల 4న గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో (ఎల్బి స్టేడియం) ఏర్పాటు చేయబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి అధ్యక్షులతో నేరుగా మాట్లాడాలని ఆలోచనతో నిర్వహించ తలపెట్టిన సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, ఆ
సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కటికి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు.

## యూరియాకు బదులు నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలి



మహబూబాబాద్ / కేసముద్రం / జులై 3/ అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలంలోని వెంకటగిరి గ్రామం చంద్రు తండా, మహమూద్ పట్నం,కేసముద్రం విలేజ్ గ్రామాల వ్యవసాయ పంట క్షేత్రాలను, సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ రైతు సోదరులు పంట అవసరాలకు మేరకు మాత్రమే యూరియా మరియు ఇతర ఎరువులను వినియోగించాలని వారు సూచించారు.అధిక మోతాదులో ఎరువుల వాడకం వలన భూమి దెబ్బ తినడమే కాకుండా రైతులకు అధిక ఖర్చులు పెరిగి నష్టాలు వస్తాయని వారు తెలిపారు. వారు మాట్లాడుతూ, యూరియాకు బదులుగా నానో యూరియా వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువులు,పశువుల ఎరువులు, చెరువు మట్టి వినియోగాన్ని పెంచి భూసారని కాపాడాలని వారు సూచించారు.అనంతరం పత్తి మరియు వరి నారుమడులను, జీలుగా వేసిన పంట క్షేత్రాలను సందర్శించి పురుగుమందుల వినియోగం వివిధ పంటలలో ఆశించే చీడపీడల నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా రైతులు మూస పద్ధతులను విడనాడి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చి కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని వారు సూచించారు.కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మండలంలోని ప్రతి రైతు సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టినటువంటి ఫామ్ రిజిస్ట్రీ కార్యక్రమంలో పాల్గొని వారికి ఉన్నటువంటి భూమి వివరాలు ఆధార్ వివరాలు మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకొని ఆయా కస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులచే ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకుని 11 అంకెల ప్రత్యేక రైతు గుర్తింపు ఐడిని పొందాలని వారు సూచించారు.ఈ యొక్క ఐడి సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టే ప్రతి పథకానికి అనుసంధానం అవుతుంది కాబట్టి ప్రతి రైతు ఫామ్ రిజిస్టర్ చేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎం శ్రీనివాస్, డి రాజేందర్, కే రవి వర్మ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కూరాకుల సైదయ్య కి ఘన సన్మానం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3/వైరా (అక్షరంన్యూస్)
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూరుజి హెచ్ ఎం గా ఉద్యోగ విరమణ పొందిన కూరాకుల సైదయ్య కి ఉద్యోగ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలుపుతున్న పిఆర్టియు పూర్వ అధ్యక్షులు వైవి, పిఆర్ టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నరసయ్య, నారాయణ, రమణ రావు, సాదు లక్ష్మణరావు, కొత్త శ్రీనివాసరావు, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బి రవి కిరణ్ తదితరులు ఉన్నారు.

## అశ్వరావుపేట అందంగా ఉండాలి..

- ఎమ్మెల్యే జారే,అధికారులతో కలిసి మంత్రి తుమ్మల సమీక్ష...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 3 (అక్షరంన్యూస్)
అశ్వారావుపేట నియోజవర్గం అందం గా ఉండాలని,సమస్యలు ఉంటే ఎమ్మెల్యే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్ళాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.గురువారం గండుగులపల్లి లోని తన స్వగృహంలో అధికారులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి సమీక్ష నిర్వహించారు.సమీక్ష లో రోడ్లు, సెంట్రల్ లైటింగ్, చెరువులు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట ను తెలంగాణ గుమ్మంగా తీర్చి దిద్దాలని తుమ్మల కోరారు. అశ్వారావుపేట,దమ్మపేట తహసీల్దార్లు,విధ్యుత్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి,అటవీ, పంచాయతీ రాజ్,పోలీస్ శాఖ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆయిల్ ఫెడ్ రాష్ట్ర అధ్యక్షులుఆలపాటి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుత రావు,కాసాని నాగ ప్రసాద్,కె వి సత్యనారాయణ, మన్యం అప్పారావు,ఎర్ర వసంతరావు,మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వర రావు ఉన్నారు.

## విడుదలవుతున్న తమ్ముడు

**తమ్ముడు ప్రమోషన్లకు దూరంగా నితిన్**




రాబిన్‌హుడ్ తర్వాత నితిన్ నుండి వస్తోన్న మూవీ తమ్ముడు. వేణు శ్రీరామ్ దర్శకుడు. ఈ శుక్రవారం థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాతో నితిన్ బౌన్స్ బ్యాక్ అవుతాడని మేకర్స్ గట్టిగానే చెబుతున్నారు. కానీ నితిన్ మాత్రం సైలెంట్‌గా స్మైల్ ఇస్తున్నాడు. చెప్పాలంటే పెద్దగా ప్రమోషన్లలో పార్టిసిపేట్ చేయడం లేదు. మరి ప్రమోషన్ల సంగతేంటీ అంటే వాటిని మేకర్స్‌తో పాటు హీరోయిన్స్ భుజానకెత్తుకున్నారు .సినిమా ఎనౌన్స్ మెంట్ నుండి రిలీజ్ వరకు మేకర్లతో పాటు భుజాన వేసుకుని చేస్తున్నారు హీరోయిన్స్. హాయ్, బై చెప్పామా అని కాకుండా అవసరమైనప్పుడల్లా లయ, వర్ష బొల్లమ్మ, స్వసిక, సప్తమి గౌడలు తమ్ముడు టీమ్‌కి అండగా నిలుస్తున్నారు. దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి ప్రమోషన్లను చేస్తున్నారు. తమ్ముడు ఎనౌన్స్ మెంట్ నుండి ప్రీ రిలీజ్ ఈవెంట్స్ వరకు వరుస ఇంటర్వ్యూలు, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. మరి ఈ ప్రమోషన్లు ఎంత వరకు వర్కౌట్ అయ్యాయి అంటే సినిమాపై గట్టి బజ్ నడిచేలా ఇంపాక్ట్ క్రియేట్ చేయగలిగాయి. తమ్ముడు అటు దర్శకుడికి, ఇటు హీరోకి చాలా కీలకం. అలాంటిది నితిన్ ప్రమోషన్స్ ఏ లెవల్లో చేయాలి.. కానీ కామ్‌గా ఉంటున్నాడు. దీనికి కారణం రాబిన్ హుడ్ డిజాస్టర్. హిట్ కాంబోలో తెరకెక్కిన రాబిన్ హుడ్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్నాడు నితిన్. ఆ సినిమా ప్రమోషన్స్ లో ఎక్కడ చూసినా నితినే కనిపించాడు. కానీ ఆ సినిమా డిజిస్టార్ తో ఒక్కసారిగా డీలా పడిపోయాడు. ఇప్పుడు ప్రమోషన్లకు దూరంగా ఉండటానికి ఇదే కారణమంటున్నారు.

## భారీ సిక్సలతో రెచ్చిపోతున్న వైభవ్ సూర్యవంశీ



వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.భారత్ యు19 వర్సెస్ ఇంగ్లాండ్ యు19 మధ్య జరుగుతున్న యూత్ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ దూసుకెళు న్నాడు. ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన, గత రికార్డులను పరిశీలిస్తే ఎంత అద్భుతంగా రాణించాడో స్పష్టమవుతుంది. రెండు జట్ల మధ్య 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. కాగా, ఇప్పటికే 3 మ్యాచ్‌లు ముగిశాయి. ఆ 3 మ్యాచ్‌లలో మొత్తం 25 మంది బ్యాటర్లు క్రీజులో తమ బలాన్ని చూపించారు. వారిలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. కానీ వైభవ్ సూర్యవంశీ దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం గమనార్హం. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో యూత్ వన్డేలో వైభవ్ సూర్యవంశీ కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్ధశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం. ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ %ఖ%19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది. 20 బంతుల్లోనే అర్ధశతకం సాధించి, భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్ధశతకకారిగా నిలిచాడు.

# రామాయణం ఎప్పటికీ ఆదరణీయ కావ్యం

**బాలీవుడ్ రామాయణ గ్లింప్స్ విడుదల**



యుగాలు మారినా.. తరాలు మారినా.. విన్న ప్రతిసారీ భక్తిభావంతో ఓలలాడించే కావ్యం రామాయణం. ఇప్పుడీ కథను బాలీవుడ్ 'రామాయణ' సినిమాగా మన ముందుకు తెస్తోంది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి రావణుడిగా యశ్ నటించిన 'రామాయణ' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసింది. 'ముల్లోకాలను త్రిమూర్తులు పరిపాలిస్తున్నారు. బ్రహ్మ.. సృష్టించే దేవుడు; విష్ణువు.. రక్షించే దేవుడు; శివుడు.. అంతం చేయగలిగే దేవుడు. కానీ, వారు సృష్టించిన మూడు లోకాలపై ఆధిపత్యం కోసం ఎదురు తిరిగినప్పుడు అన్ని యుద్ధాలను అంతం చేసే యుద్ధం ప్రారంభమైంది. 5వేల సంవత్సరాల నుంచి 2500 కోట్ల మంది ప్రజలు ఆరాధించేది. ఇది ఒక అమరమైన ఇతిహాసగాథ.. రామాయణం మన వాస్తవం.. మన చరిత్ర' అంటూ గ్లింప్స్‌ను పంచుకుంది. ఇక ఇందులో లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డేఓల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్ పై ఎన్నో రామాయణ కథలు సినిమాలుగా వచ్చి సూపర్ హిట్ గా నిలిచాయి. ఇంకా మరెన్నో సినిమాలు వస్తూనే ఉంటయి. అందుకే రామాయణం ఎపిక్. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా బాలీవుడ్ లో రామాయణ ఇతిహాసంలో 'రామాయణ' అనే సినిమా వస్తుంది. ఇక ఈ కథలో కీలకమైన రావణా సురిడి పాత్రలో కన్నడ స్టార్ హీరో యష్ నటిస్తున్నాడు. ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా స్టార్ట్ అయిన ఈ సినిమా షూటింగ్ చకచక జరుగుతోంది. కానీ ఈ సినిమాకు సంబంధించి కనీసం ఒక పోస్టర్ ను కూడా రిలీజ్ చేయలేదు మేకర్స్. రణబీర్ రాముడు పాత్రలో నటిస్తుండడంతో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇన్ని రోజులు ఈ సినిమా ఎలా ఉంటుందా అని ఎదుచూసిన మేకర్స్ చిన్న పాటి గ్లిమ్స్ తో వీడియో రిలీజ్ చేసారు. ఎవరెవరు ఏ ఏ పాత్రలు పోషిస్తున్నారో తెలియాజేస్తూ చివరిలో యష్ ను లుక్ ను చూపిస్తూ ఎండ్ లో రాముడుగా రణబీర్ ఎంట్రీ ఫ్రెమ్ ఓ రేంజ్ లో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే రామయణ ఇంట్రడక్షన్ ఊహించిన దానికి మించి ఉండబోతుందని తెలుస్తోంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్ టాప్ క్లాస్ ఉంది. భారీ బ్జడెట్ పై తెరకెక్కుతున్న ' రామాయణ' ఫస్ట్ పార్ట్ వచ్చే ఏడాది దీపావళి కానుకగా రిలీజ్ కానుంది. సెకాండ్ పార్ట్ ను 2027 దీపావళికానుకగా రిలీజ్ చేస్తామని తెలిపారు.

# పులిని వేటాడే బెబ్బులి


**అదిరిపోయేలా హరిహరవీరమల్లు ట్రైలర్**




పవన్ ఫాన్స్‌కు పండగే పండగ. హరిహర వీరమల్లు థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. దాదాపు మూడు నిమిషాల నిడివితో వచ్చిన ఈ ట్రైలర్ పవన్ ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పట్టేలా.. విజువల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. మేకర్స్ ముందు నుంచి చెబుతున్నట్టుగా.. అద్భుతమైన విజువల్స్‌తో హరిహర వీరమల్లు ట్రైలర్ అదిరి పోయింది. మూడే మూడు డైలాగ్స్‌తో సినిమా కథను చెప్పేశారు. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం, ఈ దేశ శ్రమ బాద్‌షా పాదాల కింద నలిగిపోతున్న సమయం, ఒక వీరుడు కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం.. అంటూ మొఘలులను ఎదురించిన వీరుని కథే హరిహర వీరమల్లు కథ అని చెప్పేశారు. కోహినూర్ డైమండ్ అంటూ పవన్‌కి ఇచ్చిన ఎలివేషన్ పీక్స్ అనే చెప్పాలి. పవర్ స్టార్ చెప్పిన డైలాగ్స్ బాగున్నాయి. పులిని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ.. పవన్ చెప్పిన డైలాగ్ విజిల్స్ వేసేలా ఉంది. అలాగే.. మన దేశ ప్రధాని మోదీ పవన్ గురించి చెప్పిన 'యే పవన్ నహీ ఆంధీ హై' డైలాగ్‌ను ట్రైలర్‌లో హైలెట్ చేశారు. విలన్ బాబీ డియోల్ చేత.. ఆంధీ వచ్చేసింది అంటూ ఎలివేషన్ ఇచ్చారు. ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్‌ను పవర్ ఫుల్‌గా చూపించారు. ఇక పవన్ లుక్, యాక్షన్, విజువల్ పరంగా ట్రైలర్ అదరహో అనేలా ఉంది. కాకపోతే.. కొన్ని ఫ్రేమ్స్‌లో సీజీ వర్క్ పై ఇంకాస్త దృష్టి పెట్టాల్సింది. కానీ పీరియాడికల్ సెటప్ మాత్రం అదిరిపోయింది.

నిర్మాత ఏఎం.రత్నం పెట్టిన బ్జడెట్ ప్రతి ఫ్రేమ్‌లో కనిపిస్తోంది. హీరోయిన్ నిధి అగర్వాల్‌కు మంచి పాత్ర పడినట్టుగా ఉంది. ఆస్కార్ విన్నర్ ఎంఎం. కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. మొత్తంగా.. పవన్ ఫ్యాన్స్‌ను మెప్పించేలా ఉంది ఈ ట్రైలర్. ఇక్కడితో సినిమా పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. వీరమల్లు విధ్వంసం ఎలా ఉంటుందో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు అభిమానులు. మరి హరిహర వీరమల్లు ఎలా ఉంటుందో తెలియాలంటే.. జులై 24 వరకు వెయిట్ చేయాల్సిందే.

## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా



రవీంద్ర జడేజా చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) చరిత్రలో 100 వికెట్లతో పాటు 2000 పరుగులు చేసిన ఏకైక ఆటగాడిగా రవీంద్ర జడేజా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా జడేజా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో జడేజా తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు.137 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 89 పరుగులు చేశాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి 6వ వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. ఈ క్రమంలో డబ్ల్యూటీసీలో 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 2021లో డబ్ల్యూటీసీ ప్రారంభమవ్వగా..ఇప్పటి వరకు 41 మ్యాచ్‌లు ఆడిన జడేజా 25.92 సగటుతో 132 వికెట్లు తీయడంతో పాటు 2000 ప్లస్ రన్స్ చేశాడు. మరే ఆటగాడు కూడా ఈ ఫీట్ సాధించలేదు. డబ్ల్యూటీసీలో జడేజా ఇప్పటి వరకు మూడు సెంచరీలు చేశాడు. బౌలింగ్‌లో ఆరు సార్లు 5-వికెట్ల ఘనతను అందుకున్నాడు.ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో సెంచరీ దిశగా సాగిన జడేజాను జోష్ టంగ్ షార్ట్ పిచ్ డెలివరీతో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ లంచ్ బ్రేక్ సమయానికి 6 వికెట్లకు 419 పరుగులు చేసింది. క్రీజులో శుభ్‌మన్ గిల్(168 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(1 బ్యాటింగ్) ఉన్నారు. తొలి సెషన్‌లో భారత్ 25 ఓవర్లు ఆడి ఒకే ఒక్క వికెట్ కోల్పోయి 109 పరుగులు చేసింది.


## హక్కుల కోసం పోరాడే తల్లి పాత్రే..మైసా




ప్రస్తుతం ఇండస్ట్రీలో వరుస హిట్లతో దూసుకెళ్తున్న స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న 'యానిమల్', 'పుష్ప 2', 'ఛావా' ఇలా బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇక ఆమె తాజాగా నటించబోతున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం 'మైసా. ఈ ప్రాజెక్టు నుంచి రష్మిక ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో విపరీతమైన హైప్ క్రియేట్ అవుతుంది. ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా రక్తంతో ముఖం, చేతిలో ఆయుధం, ముక్కుపుడకతో ఆమె లుక్ చూసి అంతా షాక్ అయ్యారు. 'ధైర్యం ఆమె బలం..ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి..' అంటూ ఇచ్చిన హైప్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఇక..'మైసా' అనే టైటిల్ అనౌన్స్ చేయగానే అందరిలోనూ ఓ ఆసక్తి నెలకొంది. అసలు మైసా అంటే ఏంటనే ప్రశ్నలు మొదలు అయ్యాయి. రష్మిక లుక్‌కు ఈ పేరుకు సంబంధం ఏంటి? అంటూ సోషల్ మీడియాలో పెద్ద చర్చే సాగింది. అయితే 'మైసా' అనే పదం వివిధ భాషల మూలాల నుంచి తీసుకున్నారు. స్వీడిష్, అరబిక్, జపనీస్, జార్జియన్ భాషల్లో 'మైసా' అనే పదానికి 'తల్లి' అని అర్థం. స్వేచ్ఛా భావాలతో, సహజ నాయకత్వంలో ముందుకు సాగిన ఓ సాహసవంతురాలి పాత్రకు ఇది సరైన టైటిల్ అని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో రష్మిక వారియర్ మదర్ కనిపించనున్నారు. గోండు తెగల పటిష్ఠమైన సామాజిక నేపథ్యం ఆధారంగా ఈ కథ సాగనుంది. ఈ తెగల హక్కుల కోసం పోరాడే ఓ తల్లిగా, నాయకురాలిగా రష్మిక పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుందని సమాచారం. ఆమె పాత్రలో ఉన్న తీవ్రత, ఎమోషన్‌ను ఫస్ట్ లుక్ స్పష్టంగా అర్ధమవుతుంది.

## ధనుష్ అత్యుత్తమ నటుల్లో ఒకరు

**'తేరే ఇష్క్ మే గురించి కృతి సనన్**



కోలీవుడ్ హీరో ధనుష్ తన నటనతో ఇప్పటికే తమిళ ప్రేక్షకుల మనసులు గెలుచుకోగా.. అతని టాలెంట్ అక్కడే ఆగలేదు.. బాలీవుడ్, హాలీవుడ్ సినిమాల్లోనూ చక్కటి నటనతో తిరుగులేని మార్కెట్ సంపాదించు కున్నారు. ఇప్పుడు ఆయన నటిస్తున్న తాజా హిందీ చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా, 'రాంజనా', 'అత్రంగి రే' తర్వాత ధనుష్ ఆనంద్ కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది. తాజా అప్డేట్ ప్రకారం ఈ సినిమా షూటింగ్ పూర్తి అయిందని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా కృతి సనన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగ పోస్ట్ షేర్ చేస్తూ ధనుష్‌పై ప్రశంసల జల్లు కురిపించింది. నేను ఇప్పటి వరకు కలిసి పనిచేసిన అత్యుత్తమ నటుల్లో ధనుష్ ఒకరు. అతనితో పని చేయడం సంతోషంగా ఉంది. ఈ జర్నీ ఎంతో స్పెషల్‌గా మిగిలిపోతుంది' అని పేర్కొంది. అలాగే, దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ గురించి కూడా ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది.. 'ఈ సినిమాకు నన్ను ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు సర్. ఇది ఓ రోలర్ కోస్టర్ రైడ్‌లా వేగంగా పూర్తయిపోయింది' అని తెలిపింది.

# శుభమన్ గిల్ డబుల్ సెంచరీ

- బద్దలైన అనేక రికార్డులు
- 311 బంతుల్లో ద్విశతకం పూర్తి
- భారీ స్కోర్ దిశగా భారత్..
- 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు



ఇంగ్లాండ్ తో జరుగుతున్న రెండో టెస్టులో శుభమన్ గిల్ డబుల్ సెంచరీ చేశారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తన మొదటి టెస్ట్ డబుల్ సెంచరీ సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను అనేక రికార్డులను నెలకొల్పాడు. శుభమన్ గిల్ 311 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తి చేశారు. 21 ఫోర్లు మరియు 2 సిక్సర్లతో ఈ స్కోరును సాధించాడు. సంయమనంతో కూడిన ఇన్నింగ్స్‌తో భారత స్కోరు పెంచుకుంటూ వెళ్లారు. గిల్ ఇంగ్లాండ్‌లో టెస్ట్ డబుల్ సెంచరీ సాధించిన మొదటి భారత కెప్టెన్‌గా రికార్డు సృష్టించాడు, ఇది ఒక అరుదైన రికార్డు. వరుసగా ఇంగ్లాండ్‌పై ధర్మశాల (2024), హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్ (2025)లో సెంచరీలు సాధించాడు. ఇది ఇంగ్లాండ్‌పై వరుసగా మూడు టెస్ట్‌లలో సెంచరీలు సాధించిన ఐదవ సందర్భంగా నమోదైంది. ఇంతకు ముందు మొహమ్మద్ అజహరుద్దీన్, దిలీప్ వెంగ్సర్కర్, రాహుల్ ద్రవిడ్ ఈ ఫీట్ సాధించారు. ఈ డబుల్ సెంచరీతో, గిల్ 25 ఏళ్లలోపు ఏడు టెస్ట్ సెంచరీలతో వీరేంద్ర సెహ్వాగ్ , రవి శాస్త్రీలతో పాటు రెండో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (19 సెంచరీలు) అగ్రస్థానంలో ఉన్నారు. గిల్ తన కెప్టెన్సీలో మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌లలో (హెడింగ్లీ ,ఎడ్జ్‌బాస్టన్) సెంచరీలు సాధించాడు, విజయ్ హజారే (1951%-%52) , మొహమ్మద్ అజహరుద్దీన్ (1990) తర్వాత ఇంగ్లాండ్‌పై వరుస టెస్ట్ సెంచరీలు సాధించిన మూడవ భారత కెప్టెన్‌గా నిలిచారు. గిల్ ఎడ్జ్‌బాస్టన్‌లో టెస్ట్ సెంచరీ (డబుల్ సెంచరీ) సాధించిన రెండవ భారత కెప్టెన్‌గా నమోదయ్యాడు, ఇంతకు ముందు విరాట్ కోహ్లీ 2018లో ఈ ఫీట్ సాధించాడు. శుభమన్ గిల్ ఇప్పటికే వన్డేల్లో డబుల్ సెంచరీ చేశారు. 2023లో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో న్యూజీలాండ్‌పై జరిగిన మొదటి %వాణ×% మ్యాచ్‌లో 208 పరుగులు (149 బంతులు, 19 ఫోర్లు, 9 సిక్సర్లు) చేశారు.

పురుషుల %వాణ×% క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా నిలిపింది. ఈ రికార్డు గతంలో ఇషాన్ కిషన్ (24 సంవత్సరాల 145 రోజులు, 2022లో బంగ్లాదేశ్‌పై 210) పేరిట ఉంది. పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. సెనా దేశాల్లో డబుల్ సెంచరీ సాధించిన తొలి ఆసియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. 2011లో లార్డ్స్ వేదికగా శ్రీలంక కెప్టెన్‌గా తిలకరత్న దిల్షాన్ 193 పరుగులు చేశాడు. ఇదే ఇప్పటి వరకు ఆసియా కెప్టెన్ అత్యధిక స్కోర్. ఇంగ్లండ్‌పై డబుల్ సెంచరీ సాధించిన తొలి భారత కెప్టెన్‌గానూ చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్ గడ్డపై డబుల్ సెంచరీ బాదిన తొలి పర్యాటక జట్టు కెప్టెన్‌గా కూడా నిలిచాడు. భారత కెప్టెన్‌గా డబుల్ సెంచరీ బాదిన రెండో పిన్నవయస్కుడిగా కూడా గిల్ నిలిచాడు. గిల్ కన్నా ముందు మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ(23 ఏళ్ల 39 రోజుల వయసులో) ఈ ఫీట్ సాధించాడు. పటౌడీ ఇంగ్లండ్‌తో ఢిల్లీ వేదికగా 1964లో జరిగిన మ్యాచ్‌లో డబుల్ సెంచరీ సాధించాడు. సచిన్ టెండూల్కర్(26 ఏళ్ల 189 రోజుల), విరాట్ కోహ్లీ(27 ఏళ్ల 260 రోజులు) గిల్ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

మరివైపు 310/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. టీమిండియా పటిష్ఠ స్థితిలో నిలిచింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో రెండో రోజు ఆట లంచ్ అనంతర సెషన్ లో భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 515 పరుగులు చేసింది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ ఎంచుకోగా, భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ముఖ్యంగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి జట్టును నడిపించాడు. ఓపికగా ఆడుతూ ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న గిల్, 340 బంతుల్లో 27 ఫోర్లు, 2 సిక్సర్లతో 234 పరుగులు చేసి అజేయంగా క్రీజులో ఉన్నాడు. అతనికి రవీంద్ర జడేజా (89), యశస్వి జైస్వాల్ (87) చక్కటి సహకారం అందించారు. వీరిద్దరూ కీలక అర్ధశతకాలతో జట్టు స్కోరును పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఆరంభంలో కేఎల్ రాహుల్ (2) వికెట్‌ను త్వరగానే కోల్పోయినా, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడారు. జైస్వాల్, జడేజా ఔటైన తర్వాత, గిల్.. వాషింగ్టన్ సుందర్ (26లి)తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ రెండు వికెట్లు పడగొట్టగా, బెన్ స్టోక్స్, షోయబ్ బషీర్, జోష్ టంగ్, బ్రైడన్ కార్స్ తలో వికెట్ తీశారు. భారీ స్కోరు సాధించిన టీమిండియా ఈ మ్యాచ్‌పై పట్టు బిగించింది.


# జైస్వాల్ సెంచరీ మిస్..



భారత ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మరోసారి అద్భుతంగా రాణించాడు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా తరపున జైశ్వాల్ కేవలం 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, చిన్న తేడాతో తను ఓ పెద్ద రికార్డును మిస్ చేసుకున్నాడు. యశస్వి జైశ్వాల్ 2000 టెస్ట్ పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 10 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో అతను ఆ మార్క్‌ను దాటి ఉంటే, అత్యంత వేగంగా 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన భారత ఆటగాడిగా హిస్టరీ క్రియేట్ చేసి ఉండేవాడు.ప్రస్తుతం జైశ్వాల్ తన కెరీర్లో తన 39వ టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. అతను 2000 పరుగుల మార్క్‌ను దాటి ఉంటే, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ ల రికార్డును అధిగమించి ఉండేవాడు. వీరిద్దరూ 40 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకున్నారు. కేవలం 21 టెస్ట్ మ్యాచ్‌లలోనే, జైశ్వాల్ ఇప్పటికే 1990 పరుగులు సాధించాడు. ఇందులో 5 సెంచరీలు, 12హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్వదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లలో తన ఎంట్రీ టెస్టుల్లోనే సెంచరీలను సాధించాడు.

యశస్వి జైశ్వాల్‌కు ఇంగ్లాండ్‌పై ఆడడం బాగా నచ్చినట్లుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత, రెండో టెస్టులో ఏకంగా 87 పరుగులు చేశాడు. గతేడాది ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించినప్పుడు కూడా జైశ్వాల్ ఆ సిరీస్‌లో అద్భుతంగా ఆడి, ఐదు మ్యాచ్‌లలో రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ బ్యాట్‌తో మరోసారి ఆకట్టుకున్నప్పటికీ, సెంచరీని చాలా తక్కువ తేడాతో మిస్ చేసుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో 87 పరుగుల వద్ద ఔటయ్యాడు.కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనింగ్ బ్యాటింగ్‌కు వచ్చిన జైశ్వాల్, రాహుల్ కేవలం 2 పరుగులకే క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. స్కోరు 15 పరుగుల వద్ద రాహుల్ ఔటైనప్పటికీ, జైశ్వాల్ ఎటువంటి ఆందోళన లేకుండా ఆడాడు.తను మొదట కరుణ్ నాయర్‌తో, ఆపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కీలక పార్ట్‌నర్‌షిప్ బిల్డ్ చేశాడు. భారత్‌ను మంచి స్థితికి చేర్చాడు. జైశ్వాల్ దూకుడు ఆటతీరు ఇంగ్లాండ్ బౌలర్లను కలవరపెట్టింది. అయితే, 46వ ఓవర్‌లో స్టోక్స్ స్వయంగా బౌలింగ్‌కు వచ్చి మొదటి బంతికే వికెట్ తీశాడు. అతని మొదటి డెలివరీకే జైశ్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. జైశ్వాల్ 107 బంతుల్లో చేసిన 87 పరుగుల ఇన్నింగ్స్‌లో 13 బౌండరీలు ఉన్నాయి. డే 1లో భారత్ మంచి స్కోరు సాధించడంలో జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు.

## ఫుట్‌బాల్ ప్లేయర్ డియోగో జోటా మృతి



స్పెయిన్‌లోని జమోరా ప్రావిన్స్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు డియోగో జోటా గురువారం మృతి చెందాడు. మార్కా నివేదిక ప్రకారం సనాబ్రియాలోని జమోరా ప్రాంతానికి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. పోర్చుగల్‌లోని పెనాఫీల్‌కు చెందిన డియోగో జోటా తన సోదరుడు ఆండ్రీతో కలిసి ట్రావెల్ చేస్తున్న టైంలో ప్రమాదం జరిగింది. వారు వెళ్తున్న క్రమంలోనే కారు ప్రమాదానికి గురైంది. కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ మంటల ధాటికి చుట్టుపక్కల ప్రదేశం కూడా ఎఫెక్ట్ అయినట్టు స్థానికులు చెబుతున్నారు. డియోగో జోటాకు పది రోజుల క్రితమే రూట్ కార్డోసోతో వివాహమైంది. డైలీ మెయిల్ ప్రకారం, కాస్టిల్లా, లియోన్ ప్రాంతంలోని పోలీసు వర్గాలు కూడా ఈ ప్రమాదాన్ని నిర్ధారించాయి. "జమోరాలోని సెర్నాడిల్లా మునిసిపాలిటీలోని %ూ%-52 65 కి.మీ. వద్ద వాహనం ప్రమాదానికి గురైనట్లు 1-1-2 కాస్టిల్లా వై లియోన్ ఆపరేషన్స్ రూమ్‌కు చాలా కాల్స్ వచ్చాయి. కారు ప్రమాదంలో చిక్కుకొని కాలిపోయినట్లు చెప్పారు" అని ఒక ప్రకటనలో అధికారులు తెలిపారు. "అక్కడి నుంచి, మొంబుయ్ హెల్త్ సెంటర్ నుంచి మెడికల్ ఎమర్జెన్సీ యూనిట్, ప్రైమరీ కేర్ మెడికల్ స్టాఫ్ ప్రమాద స్థలానికి చేరుకున్నారు. స్పాట్‌లోనే ఇద్దరు వ్యక్తుల మరణించినట్టు నిర్ధారించారు." పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య చీఫ్ పెడ్రో ప్రోయెంకా ఈ ఘటనపై స్పందించారు. "ఈ ఉదయం స్పెయిన్‌లో డియోగో జోటా, ఆండ్రీ సిల్వా మరణించారని తెలిసింది. ఇది పోర్చుగీస్ ఫుట్‌బాల్ సమాఖ్య, మొత్తం పోర్చుగీస్ ఫుట్‌బాల్‌కు తీరని నష్టం." అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

"చాలా కాలంగా డియోగో జోటా అద్భుతమైన ఆడగాడు. జాతీయ %ూ% జట్టుకు దాదాపు 50కుపైగా ట్రోఫీలు అందించాడు. డియోగో జోటా ఒక అసాధారణ వ్యక్తి, అన్ని సహచరులు, ప్రత్యర్థులను గౌరవించేవాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609